జర్మన్ కెమేరా



యుద్ధానంతరం విడుదల చేయడం యిదే మొదటిసారి. చూడటానికి అందంగా వుంటుంది. ప్రారంభ కుటుంబాడ 4×4 సైజు ఫోటోలు తీయవచ్చును. ఖరీదు రు.18/- పోస్టేజి రు.1-4. ఒకరజన్ ఫోటోలకు ఫిలిములు ప్రతి కెమేరాతో ఉచితంగా ఇవ్వబడును.
PARKAR WATCH Co.
166, Harrison Road, CALCUTTA.

ఆంధ్రపత్రిక

317295

శ్రీమద్భగవద్గీత (తెలుగు)
పంచమముద్రణము వెల రూ 4-0-0.
(ప్యాకింగు పోస్టేజి రూ 0-9-0)
సంస్కృతమూలము, శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకాతాత్పర్యవిశేషార్థ వివరణములు గల 400 పుటల గ్రంథము. గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది.
మేనేజరు, ఆంధ్ర గ్రంథమాల,
7, తంబు శెట్టి వీధి – జి. టి మదరాసు.

The Andhra Patrika, Madras. | Regd. No. M. 1118 Vol. 35 No. 286 WEDNESDAY 19th JANUARY 1949 వెల ఒక అణా | Founder: K Nageswara Rao

చైనా అంతర్యుద్ధంలో మధ్యవర్తిత్వానికి రష్యా నిరాకరణ

పాలస్తీనా సమస్యపై బ్రిటిష్ మంత్రివర్గ చర్చ

పార్లమెంట్‌లో ప్రతిఘటన నెదుర్కోడానికి ప్రయత్నం

లండన్, జనవరి 17: బ్రిటిషు మంత్రివర్గం నేడు, అక్కడ అధికారవిధాన రంగంలో సమావేశమై, కేవు పార్లమెంటులో పాలస్తీనా సమస్యపై చెలరేగే చెలుతుపానును, ఆరుగురు ఎదుర్కొనవలసిన సమస్యలను గురించి ఆలోచించినది. పరిస్థితి యావత్తు తెలుపుతూ బ్రిటిషు విదేశాంగమంత్రి బెవిన్ మంత్రివర్గానికు నివేదించెను.

కేవు పార్లమెంటులో శాంతి చేయదగిన ప్రకటనను, బెవిన్ స్థూలంగా వెల్లడించెను. అరబ్, యూదు సంఘర్షణను పరిష్కరించుటకై సుదీర్ఘకాలం యత్నించిన అంగ్లో-అమెరికన్ పరస్పర సహకారాన్ని ప్రశంసించి తెలుపుటకుగాను, వాషింగ్టన్‌లోని బ్రిటిషు రాయబారి ట్రూమన్ అధ్యక్షుని కలుసుకొని, తన సంభాషణల సారమును వివేదికలరూపంలో బ్రిటిష్ విదేశాంగమంత్రికి పంపెను. ఈ నివేదికలలోని విషయములను, బెవిన్, తన సహచరమంత్రులకు నిన్నటి దినమున వివరించెను.

ప్రభుత్వం, పార్లమెంటును తృప్తిపరచలేక పోయినట్లయితే, బుధవారనాడు జరిగే, పార్లమెంటరీ లేబర్ పార్టీ స్థాయి వేటు సమావేశంలో, మంత్రివర్గంపై తీవ్ర విమర్శ తప్పదు. పాలస్తీనా విషయమై లేబర్ పార్టీ చాలా ఆందోళన చెందుతున్నదని, కొందరు, బెవిన్ రాజీనామా నిన్న వలసినదని కోరుట తట్టిస్థిచవచ్చునని, కొన్ని వర్గములవారు అనుకొనుచున్నారు.

లేబర్ పార్టీ వామపక్షమునకు చెందిన రిచర్డ్ క్రాస్‌మన్, నిన్న ఒక ఆదివారం వార్తా పత్రికలో బెవిన్‌ను ఘాటుగా విమర్శించెను. క్రాస్‌మన్ ప్రస్తుతం పాలస్తీనానుంచి తిరిగి వచ్చుచున్నాడు. ఈయన సైఖరిపైనే, వామపక్షులు ఎంతవరకు ప్రభుత్వమును ప్రతిఘటించునో ఆధారపడిఉండును. ప్రభుత్వ విధానమును ప్రతిఘటించుటలో, ముప్పది, నలువది మంది పార్లమెంటు సభ్యులు, క్రాస్‌మన్‌కు తోడవుదురని, అనుకొనుచున్నారు. ఇక కన్సర్వేటివ్‌లు, పాలస్తీనా సమస్యపై తీక్షణం పార్లమెంటులో చర్చ జరుగవలసినదని కోరుట జరుగవచ్చు.

పాలస్తీనా భవితవ్యము

జినీవా, జనవరి 17: పాలస్తీనా భవితవ్యమును నిర్ణయించుటలో యూదు, అరబ్బుపక్షములకు తోడ్పడుటకు ఐక్యరాజ్య సర్వప్రతినిధి సభవారు త్రిరాజ్య సామరస్యసంఘమును నియమించిరి. దానికి చెందిన అమెరికా, ఫ్రాన్సు, టర్కీ ప్రతినిధులు నేడిచట తమ మొదటి సమావేశము జరుపుదురు. ముందుగా జినీవాలో వీరు తమ ప్రాథమిక కార్యకలాపములను పూర్తిచేసుకొని తమ ప్రధాన కర్తవ్యముకొరకు సాగించుటకు ఎచ్చట సమావేశము కావలెనో నిర్ణయింతురు. వీరి ప్రధాన కార్యక్రమము: ఇజ్రాయిలు సరిహద్దులు నిర్ణయించుటకును, పాలస్తీనాలో మిగిలిపోవు అరబ్బు ప్రాంతముల గతి నిర్ణయించుటకును, పాలస్తీనానుంచి వచ్చిన నిర్వాసితుల అరబ్బు శరణార్థుల భవితవ్యము నిర్ణయించుటకును యూదు, అరబ్బుపక్షముల వారికి సహాయపడుట.

సైనికంగా జర్మనీని నిర్వీర్యం చేయడానికి మిత్రరాజ్యాల పూనిక

మిలిటరీ గవర్నర్లతో "భద్రతాసంఘం" ఏర్పాటు

బెర్లిన్, జనవరి 17: జర్మనీ తన సాధనసంపత్తిని తిరిగి ఎన్నటూ దురాక్రమణ చర్యలకు వినియోగించకుండా కట్టుదిట్టంచేసేనిమిత్తం ముగ్గురు వ్యక్తులతోగూడిన మిలిటరీ భద్రతాసంఘము నొకదానిని పశ్చిమ మిత్రరాజ్యత్రయం నేడు యేర్పాటు చేసుకొన్నది.

ఈ మిలిటరీ భద్రతాసంఘము, తన తరపున పశ్చిమజర్మనీ సంతాగాలించి విజ్ఞాన శాస్త్రీయ పారిశ్రామికరంగములను, జర్మన్ సైనిక బలగములను నిరస్త్రీకరణ గావించుటకు, తనిఖీ జట్లను పంపును.

మూడు పశ్చిమరాజ్యములు (బ్రిటన్ ఫ్రాంసు అమెరికా) తరపున ముగ్గురు కమీషనర్లు, వారిక్రింద పనిచేసే కార్యాలయ సిబ్బంది, ఆర్థిక సైనికనిపుణులు, మిలిటరీ భద్రతాసంఘమునకు సంబాయీనీ చెప్పవలసిన బాధ్యతతో పనిచేసెదరు. మిలిటరీ భద్రతాసంఘ సభ్యులుగా, బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి, మిలిటరీ గవర్నర్లు ఉందురు. జర్మనీతో సంధిపత్రంబదికి పదరిదానిపై సంతకములు జరిగేవరకూ, యీ భద్రతాసంఘము, పశ్చిమజర్మనీ ప్రభుత్వమును తనిఖీ చేయుచుండును.

జర్మనీ ఆక్రమణకు స్వస్తి చెప్పక తప్పని పరిస్థితి యేర్పడినప్పుడు, యీ మిలిటరీ భద్రతాసంఘమును ముందుగూడా ఉంచుట అవసరమా, అవసరమైతే దానిని నిలబెట్టుటకు సైకొనవలసిన కార్యలేవి, లేదా మిలిటరీ భద్రతాసంఘమునకు వారసురాలుగా మరేసంఘమునైనా సృజించవలెన అనువిషయములను పశ్చిమ రాజ్యములు ఆలోచించును.

పడమటిజర్మనీలో, తనిఖీచేసి, నివేదికలు పంపుటమాత్రమేగాక, ఏయే శాస్త్రపరిశోధనలు యేయేపరిశ్రమలు, యుద్ధోపద్రవమునకు వినియోగపడునో తెలుపుచూ, అటువంటి శాస్త్రపరిశోధనలను పరిశ్రమలను నిషేధించవలసినదిగా యీ మిలిటరీ భద్రతాసంఘము శిఫారసు చేయవచ్చును. ఈ భద్రతాసంఘమునకు ఉపశాఖలుగా మూడు ఉపసంఘములు నెలకొల్పబడును. అవి: సైనిక బలగములకు ఉపపరిశ్రమలకు శాస్త్రపరిశోధనలకు చెందిన ఉపసంఘములు: మొదటిది జర్మనీ, అంగబలము, ఆయుధబలము, బహిరంగముగగాని, రహస్యముగగాని యుద్ధకార్యములకు సమీకృతము కాకుండా చూచును రెండవది, యేయేపరిశ్రమలలో యేయే వస్తువులు, యెంతెంత ఉత్పత్తి అగుచున్నదీ తనిఖీచేయును. మూడవది, విజ్ఞానశాస్త్ర పరిశోధనలను యెంతవరకు జర్మన్లు చేయవచ్చునో ఒక పరిమితి నిర్ణయించును. జర్మన్ ఫ్యాక్టరీలకు శాస్త్రపరిశోధనాసంస్థలకు తనిఖీదళములు, తనయిష్టమువచ్చినప్పుడు పంపే అధికారము మిలిటరీ భద్రతాసంఘమున కుండును.

జర్మనీ మూల పదార్థములైన బొగ్గు ఇనుము అంతర్జాతీయ అధిపత్యంక్రింద ఉండుట, దీనికి తోడుగా యిప్పుడీరకమైన తనిఖీ యేర్పాటుపట—వీటివల్ల, జర్మనీ తిరిగి ఎన్నటికీ సైనికశక్తిగల రాజ్యముగా తలయెత్తుట అసాధ్యము కావచ్చు.

హైద్రాబాద్ తాత్కాలిక మంత్రివర్గం

రామమూర్తిగారు ప్రధానమంత్రి అయేసూచన

బాంబాయి, జనవరి 17: ఉదయపూర్ దివానుగా పనిచేసిన సర్ ఎస్. వి. రామమూర్తిగారు ప్రధానమంత్రిగా హైదరాబాద్ సంస్థానంలో త్వరలో ఒక తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడనున్నదని యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాయుచున్నాడు. ఈ ప్రభుత్వం సంస్థాన రాజ్యాంగ పరిషత్తు ఎన్నికల వరకు ఉండునట.

సంస్థాన కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక

హైదరాబాద్, జనవరి 18: హైదరాబాద్ సంస్థాన కాంగ్రెస్‌వారి ఎన్నికల ప్రణాళిక పూర్తి కావచ్చుచున్నది. నిజాంనవాబు, అతని వంశం భవిష్యత్తును గురించి, సంస్థానం భవిష్యత్తును గురించి, పరిశ్రమలు, వ్యవసాయం, ఆరోగ్యస్వాస్థ్య విధానం మొదలగు సమస్యలను గురించి సంస్థాన కాంగ్రెస్ సైఖరి యిందులో వివరించబడుచున్నది. సంస్థాన కాంగ్రెస్ నాయకులు యీలోగా ప్రాథమిక సభ్యులను చేర్పించు కార్యక్రమాన్ని ఉధృతంచేయుచున్నారు.

మాస్కోలోని రాయబారితో మోలటావ్ చర్చ

కమ్యూనిస్టురాజధాని ఏనాన్‌కు చైనా మంత్రి చాంగ్ చిచున్ ప్రయాణం?

నాన్‌కింగ్, జనవరి 17: కమ్యూనిస్టులకు తమకూ సంధికుదుర్చుటకు మధ్యవర్తిత్వము నెరపవలసినదిగా, అగ్రరాజ్య చతుష్టయమునకు లోగ చైనాప్రభుత్వంచేసిన విజ్ఞప్తిని గురించి సోవియటువిదేశాంగమంత్రి మాలటావ్ నేడు, మాస్కోలోని చైనారాయబారితో చర్చించినట్లు విశ్వసనీయమైన వర్గములద్వారా తెలియవచ్చినది.

మాస్కో, జనవరి 18: చైనా అంతర్యుద్ధములో మధ్యవర్తిత్వము వహించి, కమ్యూనిస్టులకు తమకు నడుమ రాయబారములు నడుపవలసిందని చైనాప్రభుత్వము కావించిన విజ్ఞప్తిని రష్యా నిరాకరించెను.

చైనాను ప్రజాస్వామ్య శాంతికాముక రాజ్యంగా నిర్మించే భాగ్యత చైనా ప్రజలదేనని, విదేశరాజ్యాలజోక్యం లేకుండా ఉభయ పక్షాలు ముఖాముఖిగా రాయబారాలు జరుపుకుంటేనే ఈ పని త్వరగా నెరవేర గలదని తాము అభిప్రాయ పడుచున్నామని, రష్యా ప్రభుత్వము ప్రత్యుత్తర మిచ్చింది. ఈ విషయమునుగూడ మాస్కో రేడియో నేడు ప్రకటించెను. అంతర్యుద్ధములో మధ్యవర్తిత్వము వహించవలిందన్న విజ్ఞప్తిని అమెరికా బ్రిటన్ ఫ్రాన్సులు కూడా తిరస్కరించవని నాంకింగ్ నుండి వార్త వచ్చినట్లుగా మాస్కో రేడియో చెప్పడించినది. కమ్యూనిస్టులు టియెంట్సిన్ పతనానంతరం టాంగ్ కూడా ఆక్రమింపకూనుచున్నారని పాంఘైనుండివచ్చిన వార్తలనలనకూడ ధృవపడినది. ఇక్కడనుండి 2వ్ వేల ప్రభుత్వసైన్యం సముద్రమార్గాన వెనుకకు తరలిపోవుచున్నది. కేంద్ర సైన్యారంగం ఇవాళ ప్రశాంతంగానే ఉన్నదని తెలియవచ్చినది.

చైనాప్రభుత్వం ఉదారభావంతో, కమ్యూనిస్టులకు కొంచెం అనుకూలముగా నుండే కొత్త సంధిప్రతిపాదనను సూచించినట్లయితే, సోవియట్ రష్యా, తన సద్భావములను వినియోగించి చైనా అంతర్యుద్ధమును అంతమొందించుటకు సుముఖముగా నున్నదనే ఆశ, సంధికి అనుకూలముగా వున్న కొమింటాంగ్ వర్గములలో గోచరించుచున్నది. సోవియట్ రష్యా విదేశాంగమంత్రి, చైనా రాయబారితో చర్చించినట్లు వచ్చిన పైవార్తే, యీ ఆశాంకురమునకు మూలకారణం.

నూతన సంవత్సరారంభ సందేశములో, జనరలిస్మో చాంగ్ కైషెక్ సూచించిన సంధి ప్రతిపాదనలను, కమ్యూనిస్టులు పూర్తిగా త్రోసివేసిరి.

మాస్కోలో, చైనా రాయబారికి, మాలటావ్‌కు జరిగిన సంభాషణలసారము, నాన్‌కింగ్‌కు అందజేయబడినట్లు తెలియుచున్నది. ప్రభుత్వ విధానములను నిర్ణయించే కొమింటాంగ్ కేంద్రసమితి నిన్న రహస్యముగ సమావేశమై, కమ్యూనిస్టులతో యుద్ధము సాగించుటా, సంధిచేసుకొనుటా అనునిషయమై యేనిర్ణయమునకు రాకుండగనే సమావేశమును చాలించినది. కమ్యూనిస్టులతో సంధికి అనుకూలురైన సమితి సభ్యులు, తక్షణమే, కమ్యూనిస్టులతో సంధి రాయబారములు సాగించవలెనని సమావేశములో కోరుచూ, చైనా మాజీ విదేశాంగమంత్రి ప్రకటనను గర్హించిరి. మాజీ విదేశాంగమంత్రి, చాంగ్ షిచెన జనరలిస్మో చాంగ్ కైషెక్‌కు బలపర్చేవారిలో ఒకడు.

ప్రభుత్వంవున్న ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టులతో సంధి కుదుర్చుకొనుట చైనాకు క్షేమకరముగానదని నాంగ్ ప్రకటించినట్లు తెలియుచున్నది.

సంధి రాయబారముల నెరపుటకుగాను మంత్రివర్గసభ్యుడైన జనరల్ చాంగ్ చిచుంగ్‌ను ప్రభుత్వం, కమ్యూనిస్టు రాజధాని యెనాన్‌కు పంపుచున్నదని, నాన్‌కింగ్ వార్తాపత్రికఒకటినేడు ప్రకటించినది.

'ఆసియా రాజ్యకూటమి ఏర్పడినా తప్పులేదు'

ఢిల్లీలో మహాసభ ఏర్పాటుపై ఫిలిప్పీన్ ప్రతినిధి రోములో అభినందన

న్యూఢిల్లీ, జనవరి 17: ఇండోనీసియా సమస్యను చర్చించుటకై భారతప్రధాని పండిటు నెహ్రూ అఖిల ఆసియా రాజ్యముల మహాసభను యేర్పాటుచేయుట సాహసోపేతమైన రాజకీయ దక్షత అని, ఆసియాఖండము, శాంతిని సాధించుకొనుటకే సమావేశము చాలా సమర్థమైన మార్గమని, అఖిల ఆసియా మహాసభకువచ్చిన ఫిలిప్పీన్ ప్రతినిధివర్గనాయకుడు జనరల్ కార్లోస్ రోములో ఉద్ఘాటించెను.

"ఈ మహాసభను యేర్పాటు చేయుట ద్వారా భారత ప్రధాని పండిట్ నెహ్రూ ప్రపంచశాంత్యుద్ధరణకు చాలాసహాయము చేసినవారైనారు. నా ఉద్దేశ్యములో, మహాసభ ప్రాక్పశ్చిమ ప్రపంచముల మధ్య యిదివరకన్నదూ లేనంతగా సామరస్యమును పెంపొందించి, సరిసమానమైన హోదాలో, సమాన భాగస్వాములుగా, ప్రాక్ పశ్చిమములు ఉత్తమ ప్రపంచ నిర్మాణకృషిని సాగించుటకు తోడ్పడును" అని రోములో అనెను.

అఖిల ఆసియా రాజ్యముల మహాసభ యెడ, పశ్చిమ రాజ్యములకు చాలా అపనమ్మకము, అపోహలు కల్గినవని, ఈ మహాసభ పర్యవసానముగా ఒక ఆసియా రాజ్యకూటమి యేర్పడునని అభిప్రాయ పడుచున్నవ వెలుపు మా రోములో యిట్లనెను.

"ఆసియా రాజ్యకూటమి యేర్పడినప్పటికీ అందు పశ్చిమ దేశములు. ఇప్పటికే యెన్నో కూటములు యేర్పడినవి. అఖిల అమెరికా రాజ్యకూటమి, అట్లాంటిక్ రాజ్య సమాఖ్య, పశ్చిమ యూరోపియన్ రాజ్య సమాఖ్య, యివిఅన్నీ, ప్రపంచములో శాంతిని స్థాపించు నుద్దేశ్యముతోనే యేర్పాటైనవి. ఇటువంటి ప్రాంతీయ సమాఖ్యలకు, ఐక్యరాజ్యసమితి, ప్రణాళికలో స్పష్టమైన అవకాశము కల్పించబడి ఉన్నది. ఏదేశమున కాదేశముతో విడివిడిగా వ్యవహరించుటకన్నా, రాజ్యకూటములతో వ్యవహరించుట తేలికగదా. జనరల్ రోములో, ఫిలిప్పీన్ ప్రతినిధివర్గ నాయకుడుగా, గురువారనాడు ఢిల్లీలో జరుగనున్న అఖిల ఆసియా మహాసభలో పాల్గొనుటకు యీ సాయంత్రం ఢిల్లీకి వచ్చెను, ఈయనతోపాటు, ముగ్గురు ప్రఖ్యాత పత్రికా రచయితలు, ఆస్ట్రేలియన్ ప్రభుత్వ పరిశీలకుడు హార్ట్ మూడీగారలు గూడా వచ్చిరి.

భారతప్రభుత్వ విదేశాంగశాఖ కార్యాలయాధ్యక్షులు, ఆస్ట్రేలియన్ హైకమిషనర్ కిరికి నివాసాశ్రయంవద్ద స్వాగతమొసగిరి.

జనరల్ రోములో భారతదేశమునకు ఆశీర్వదించుడుగాక. ఇదిగో సారి ఆయన

(4 వ పేజీ తరువాయి)



వ్యాయామపోటీలో గెలుపొందిన లేడీ ఇర్విన్ కళాశాల (ఢిల్లీ) విద్యార్థినికి భారతసేనాని జనరల్ కరియప్ప బహుమతి నిచ్చుచున్న దృశ్యము

'ఆసియాసభకు పూర్వమే ఒకపద్ధతి నిశ్చయించండి'

ఇండోనీసియాపై మండలి చర్చ: భారతప్రతినిధి రామారావు హెచ్చరిక

లేక్‌సక్సెస్, జనవరి 17: జనవరి 20 న తేదీన ఢిల్లీలో సమావేశం మొదలుపెట్టుటకుముందే భద్రతామండలి ఇండోనీసియాపై ఒక పరిష్కారమార్గమును నిశ్చయించవలె నని ప్రతినిధి సర్ బెనిగల్ రామారావ్ నేడు భద్రతామండలి సభ్యులకు హెచ్చరించెను. "తాను ఆమోదించిన తీర్మానము అవసరమైన ప్రకారముగా ఆదరణలో పెట్టబడునట్లుగా భద్రతామండలి తగినచర్యలు తీసుకోవలెను. ప్రస్తుత సామరస్యసంఘమునే భద్రతామండలి తన ప్రతినిధిగా నియమించి దానిద్వారా తన తీర్మానాలను అమలు జరిపిస్తే, ఆశయం త్వరలో సఫలం కాగలదు." అని ఆయన సూచించెను.

నేడు భద్రతామండలి ఇండోనీసియాపై చర్చ జరిపినప్పుడు ఇండోనీసియా సమస్యను చర్చించుటకై ఆసియాదేశాలు జనవరి 20 వ తేదీన ఢిల్లీలో సమావేశం కావటానికి ముందే భద్రతామండలి ఆవిషయమై ఒక పరిష్కార మార్గాన్ని ఆమోదించవలెను సమితి ప్రణాళికలో తరిక్వబడిన అధికారాలను ఉపయోగించుటకు భద్రతామండలి వెనుకాడకుండా అప్పటికి ఒక పరిష్కార మార్గాన్ని నిర్ణయిస్తే, ఢిల్లీసమావేశ వాతావరణం వేరొకవిధంగా ఉంటుంది.

భద్రతామండలి తాను చేసిననిర్ణయాలు సక్రమంగా ఆచరించబడునట్లు చేయుటకు తగిన చర్యలను తీసుకోవలెను. ప్రస్తుత సామరస్యసంఘాన్నే తన ప్రతినిధిగా భద్రతామండలి నియమించి దానిద్వారా తన ఆజ్ఞలు నిర్వహించబడునట్లు చేస్తే, మన ఆశయాలు త్వరలో ఫలించగలవు. భద్రతామండలి తన నూతన ప్రతినిధి ద్వారా డచ్చిసైన్యములు పూర్తిగా ఉపసంహరించబడునట్లునూ, రిపబ్లిక్ సంఘరాజ్యాధికారులతో నెలకొల్పబడునట్లునూ చేయవలెను మార్చి 1 వ తేదీలోగా డచ్చి సైన్యములన్నీ ఉపసంహరింపబడి, జనవాక్యం కొన్ని నెలల తరువాత జరుగవలెను. డచ్చి ఆక్రమణ సైన్యాలు ఉన్నంతవరకు ఏర్పడిన భీభత్స వాతావరణంలో తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వము నెలకొల్పరాదు. జనవాక్య నిర్ధారణకూ, అధికారమును ఫెడరల్ ప్రభుత్వమునకు అప్పగించుటకూ తేదీలు నిర్ణయం కావలెను. ఈ మధ్యకాలంలో నెలకొల్పబడిన రిపబ్లిక్ ప్రభుత్వమునకు ఈ కార్యక్రమము నిర్వహించుటకు తగిన ఆర్థిక సంపదలు ఉంకునట్లు చేయవలెను.

తమ నాయకులను కలుసుకొనుటకు ఇండోనీసియానుండి తమ ప్రతినిధులు కోక్‌సక్సెస్‌కు వచ్చుటకు తగిన రవాణా, రక్షణ సౌకర్యాలను కలిగించవలెనని రిపబ్లిక్ ప్రతినిధులు కోరగా, అధ్యక్షుడు మెక్ నాటన్ సమితి కార్యాలయమునకు ఏర్పాట్లు చేయమని చెప్పెదనని

కాశ్మీర్‌పట్ల ఇండియా వైఖరిని ప్రశంసించి ఉన్నారు

ఇండోనీసియా సమస్యను చర్చించుటకై ఆసియాదేశాలు జనవరి 20 వ తేదీన ఢిల్లీలో సమావేశం కావటానికి ముందే భద్రతామండలి ఆవిషయమై ఒక పరిష్కార మార్గాన్ని ఆమోదించవలెను సమితి ప్రణాళికలో తరిక్వబడిన అధికారాలను ఉపయోగించుటకు భద్రతామండలి వెనుకాడకుండా అప్పటికి ఒక పరిష్కార మార్గాన్ని నిర్ణయిస్తే, ఢిల్లీసమావేశ వాతావరణం వేరొకవిధంగా ఉంటుంది.

భద్రతామండలి తాను చేసిననిర్ణయాలు సక్రమంగా ఆచరించబడునట్లు చేయుటకు తగిన చర్యలను తీసుకోవలెను. ప్రస్తుత సామరస్యసంఘాన్నే తన ప్రతినిధిగా భద్రతామండలి నియమించి దానిద్వారా తన ఆజ్ఞలు నిర్వహించబడునట్లు చేస్తే, మన ఆశయాలు త్వరలో ఫలించగలవు. భద్రతామండలి తన నూతన ప్రతినిధి ద్వారా డచ్చిసైన్యములు పూర్తిగా ఉపసంహరించబడునట్లునూ, రిపబ్లిక్ సంఘరాజ్యాధికారులతో నెలకొల్పబడునట్లునూ చేయవలెను మార్చి 1 వ తేదీలోగా డచ్చి సైన్యములన్నీ ఉపసంహరింపబడి, జనవాక్యం కొన్ని నెలల తరువాత జరుగవలెను. డచ్చి ఆక్రమణ సైన్యాలు ఉన్నంతవరకు ఏర్పడిన భీభత్స వాతావరణంలో తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వము నెలకొల్పరాదు. జనవాక్య నిర్ధారణకూ, అధికారమును ఫెడరల్ ప్రభుత్వమునకు అప్పగించుటకూ తేదీలు నిర్ణయం కావలెను. ఈ మధ్యకాలంలో నెలకొల్పబడిన రిపబ్లిక్ ప్రభుత్వమునకు ఈ కార్యక్రమము నిర్వహించుటకు తగిన ఆర్థిక సంపదలు ఉంకునట్లు చేయవలెను.

తమ నాయకులను కలుసుకొనుటకు ఇండోనీసియానుండి తమ ప్రతినిధులు కోక్‌సక్సెస్‌కు వచ్చుటకు తగిన రవాణా, రక్షణ సౌకర్యాలను కలిగించవలెనని రిపబ్లిక్ ప్రతినిధులు కోరగా, అధ్యక్షుడు మెక్ నాటన్ సమితి కార్యాలయమునకు ఏర్పాట్లు చేయమని చెప్పెదనని

బర్మాప్రభుత్వమును కూలద్రోయుటకు కుట్ర

రంగూన్, జనవరి 17: 1949 జనవరి 21 వ తేదీ ముందుగా, బర్మా ప్రభుత్వమును కూలద్రోయుటకు, మాజీ సైనికోద్యోగులు కుట్ర పన్నినట్లు తెలుపుచూ, నేటి రాత్రి బర్మాప్రభుత్వం ఒక ప్రకటన చేసినది.

క్రితం ఆగస్టునెలలో, బర్మా సేనల నుంచి నీలిపోయి తిరుగుబాటుచేసిన బర్మా రైఫిల్ దళమువారు, ఎనుగ బర్మాలో, శ్వేతజట్టు వాలంటీర్లను తమకు అండగా నమోదుచేసుకొనుచున్నారని యీ ప్రకటన తెలుపుచున్నది.

క్రితం సంవత్సరం రంగూన్ వశపరచుకొనుటకు సైనికులు చేసిన తిరుగుబాటును బర్మా ప్రభుత్వం అణచివేసినది.

"రంగూన్‌కు వాయువ్యంగా 170 మైళ్ల లోనున్న ప్రోం జిల్లాలో తిరుగుబాటు మూకలకు, స్థానికంగా కమ్యూనిస్టు నాయకుడైన థాకిన్ సాన్ నాయకత్వం వహించి నడుపుచున్నారు. ఈ జిల్లాలో, కొనసీమపై దాడి యేయవలసినదిగా బర్మాప్రజలను కమ్యూనిస్టు తిరుగుబాటు దారులు ప్రోత్సహించుచున్నారు అని బర్మా ప్రభుత్వం యీ ప్రకటనలో వెల్లడించి

పార్టీ వ్యతిరేక ప్రజాస్వామ్యసంఘము తాలూకు మిలిటరీ శాఖయైన ప్రజా వాలంటరీ సంస్థనుంచి నీలిపోయి, తిరుగుబాటు ప్రభుత్వంపై తిరుగుబాటు చేయుటకు సైన్యాలు వెళ్లజెండా కమ్యూనిస్టులతో చేరినవారే.



Gents Wrist Watches
Made in Switzerland. Exact Designs Each guaranteed 3 Years.
No. 275 Chrome Case Rs. 18-
With Centre Second Rs. 20
5 Jewels Chrome Case Rs. 24-
15 Jewels Chrome Case Rs. 35-
No. 455 (Also in Pect. or Tonneau)
5 Jewels Chrome Case Rs. 32-
7 Jewels Chrome Case Rs. 38-
15 Jewels Chrome Case Rs. 55
Postage /14/- Extra.

YOUNG INDIA WATCH Co.
POST BOX NO. 6744, CALCUTTA.7



డెల్కో నీటి సాధనము నివిరు పదుపాయములను గలిగి, గంటల కొలది కష్టపడి పనిచేయవలసిన అగత్యమును తొలగించి, ఆదాయమును హెచ్చుచేసి, కొద్దిమును ఆరోగ్యమును ఇచ్చును. విద్యుచ్ఛక్తి లభించు తావులలో అనేకవిధములగు పనులకు డెల్కో పంపులను వినియోగించవచ్చును. మీ ప్రత్యేకావసరములకు పాడుదల నీటినుంచి పూర్తియగు లాభమును పొందుటకు యీ పంపులను ఉపయోగించు విధమును మీరు మీ పురిలోని జి. యమ్. వ్యాపారస్తుని చూసి తెలుసుకొనవచ్చును. ప్రశస్తమైనది కావలసియుండి డెల్కో పంపునే కొనుడు.

DELCO WATER SYSTEM

మోడల్సు: AA 18, BT 42, BB BH, B, AA, DW 100. గంటకు 250 నుంచి 600 గాలనులు

పూర్తి వివరములకు మీకు సమీపమందలి యీడిపిన వ్యాపారస్తులకు వ్రాయుడు. హిందుస్తాన్ వాటర్ సప్లైకంపెని, లిమిటెడ్, పోస్టు. బాంబాయి ● హోలా మోటార్ కంపెని లిమిటెడ్, పోస్టుబాక్సు నెం 2263, కలకత్తా ● నేషనల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎంప్రెస్ గార్డెన్ రోడ్డు, జలందరు ● క్రేమ్‌నాథ్ బ్రదర్స్ పోర్టు లిమిటెడ్. 8 సిండియా హౌస్. న్యూఢిల్లీ ● విలర్డ్‌బర్ అండ్ కుంపాస్, రన్డ్ లైన్ టీచ్. మద్రాసు ● వెస్టర్న్ ఇండియన్ స్టోర్ కంపెనీ, లిమిటెడ్, బొంబాయి.

(1) (2) (3) జనరల్ మోటార్సు వారు తయారుచేసినది

పెర్టుసిన్ అసలు జర్మన్

50 సంవత్సరములుగా

కోరింత దగ్గు మరియు అన్ని యితర దగ్గులకు అత్యద్భుత నివారిణి

హోల్ ఏజంట్లు

ఇన్‌ఫా లిమిటెడ్

పో. బా. 1041 బొంబాయి.1

THE PICK OF THE SOUTH

Stanes

మన్నారు 35 సంవత్సరాలకు పైగా నాణ్యమైన టైయూరులను తయారుచేయుచున్నారు.



టు, పరమళములలో అమిత ఖ్యాతిని గాంచిన స్టేన్సువారి టీరెండి పెరోయున్ను. ప్రత్యేకముగా వారిచే తయారుచేయబడిన ఇంపోర్ట రకపు తేయాకునున్నా గోరు సవకాశముగ స్టేన్సువారు మీ కొనంగు చున్నారు. టీరెండి పెరో 1, ½, ¼ పౌనుల ప్యాకెట్లలోనున్నా. 5 పౌనుల డెబ్బెండ్లో దొరకును. ప్రత్యేకముగా తయారుచేయబడిన రెండవరకపు తేయాకు పౌడ ప్యాకెట్లలో దొరకును.

యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ, లిమిటెడ్.

(మేనేజింగ్ ఏజెంట్లు: టి. స్టేన్సు అండ్ కో., లిమిటెడ్., కోయంబత్తూరు.)

'శాంతి పద్ధతిన మీ హక్కులు సాధించండి'

హైద్రాబాద్ కార్మికులకు ఎన్. ఎం. జోషి అశోక మెహతాల ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 16: ప్రసిద్ధ భారత కార్మికనాయకుడు శ్రీ ఎన్. ఎం. జోషిగారు నిన్న సాయంకాలం కార్మికుల సభలో ప్రసంగించుచు, భారతదేశంలోని కార్మికులకు బ్రిటన్‌లోని కార్మికుని మాదిరిగా పింఛను అస్వస్థత కాలంలో వైద్యసహాయం, భత్యం, మెరుగైన సౌకర్యాలు ఉండవలెనని చెప్పిరి.

హైదరాబాద్ ప్రజలు నిరంకుశ ప్రభుత్వం చేతిలోనుండి విముక్తిపొందినందుకు సంతోషం వెలిబుచ్చిరి. "హైదరాబాద్ స్వాతంత్ర్యం పొందటానికి పదేండ్లు ముందే భారతదేశం స్వాతంత్ర్యం పొందినది. కాని కార్మికుల జీవన పరిస్థితులలో ఏమంత చెప్పుకోదగ్గ మార్పు కలుగలేదు. ఇంగ్లండులోని కార్మికుని పరిస్థితి భారతకార్మికునికంటే ఎన్నో రెట్లు నయం. ఇంగ్లండులోని కార్మికులు తమ సంఘంద్వారా హక్కులను సాధించుకొన్నారు. భారత దేశంలోని కార్మికులు కూడ బలమైన కార్మిక సంస్థను నిర్మించుకొనే యెడల ఇంగ్లండులో వలె, ఇక్కడికూడ కార్మిక ప్రభుత్వమును ఏర్పాటు చేయగలరు." అని శ్రీ జోషిగారు చెప్పిరి.

అశోక మెహతాగారు యీ సందర్భంలో ప్రసంగించుచు హైదరాబాద్ సంస్థానంలో సరియైన కార్మిక శాసనాలను చేయవలసిన అవసరతను గురించి చెప్పిరి. ఈలోగా కార్మికులు తమ హక్కులను స్థిరీకరించుకొనుటకు ప్రయత్నించ వలెనని. "హిందూదేశంలో కూడ కార్మికుని పరిస్థితి ఏమంత బాగుగా లేదు. ద్రవ్యోల్బణం అంతులేకుండా పెరిగి పోవుచున్నది. కాని కరువు భత్యాలు దీనితో సమానంగా యివ్వటం లేదు. అని చెప్పిరి. ఉత్పత్తిని పెంచండి అన్న నాయకుల విజ్ఞప్తులను గురించి ప్రస్తావించుచు, ఉత్పత్తిని పెంచుటకు సిద్ధముగానే ఉన్నామనీ, అయితే అది సక్రమంగా పంపకం చేయబడునని హామీయివ్వవలెననీ చెప్పిరి. "నేటి సంఘంలో ఉత్పత్తి చాలుడు తనకు రావలసింది పొందుట లేదు. ఈ పరిస్థితిని మార్చివేయుటకు పీరందరు ఒక సంఘమును ఏర్పాటు చేసుకొని శాంతియుత పద్ధతుల ద్వారా తమ హక్కులను స్థిరీకరించుకోవలసి యున్నది. మార్పు కొని తెచ్చుటకు కమ్యూనిస్టులు హింసాయుత పద్ధతుల నవలంబించుచున్నారు. ఇటువంటి పద్ధతులు దేశక్షేమానికి, ప్రయోజనాలకే భంగం కలిగించగలవు. ఇంతేగాక కార్మికునకు, కన్నకునకు యీ పద్ధతులవలన ఏ ముఖ్యమైన ప్రయోజనం కలుగబోదు. ఫ్యాక్టరీలన్నీ పెట్టుబడిదారుల చేతిలోనున్నప్పుడు అందరికీ తిండి అందరిపే సమకూర్చుచు. భారత దేశంలోని నేటి పెట్టుబడి దారు అభ్యుదయానికి బద్ధ విరోధి. పెద్దఫ్యాక్టరీలపై యాజమాన్యం కార్మికులదే ఉండవలెను. అప్పుడే ప్రతికార్మికుడు తన శక్తికొలది కృషిచేసి దేశం స్వయం పోషకమగు రీతిని ఉత్పత్తి చేయగలరు అని మెహతాగారు చెప్పిరి.

హైదరాబాద్ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్

హైదరాబాద్, జనవరి 14: హైదరాబాద్ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్‌గా నియమింపబడిన బి. బి. జైన్‌గారు యీ నెల 20న పదవీ స్వీకారం చేసెదరని తెలియుచున్నది. 21న వీరు ఢిల్లీ నుండి అధికారులతో సంప్రదించెదరు. అక్కడనుండి తిరిగి వచ్చిన తర్వాత, సంస్థానంలో కమ్యూనిస్టు ఉపద్రవాన్ని పూర్తిగా నిర్మూలించుటకుగాను తగు చర్యలు తీసుకొను విషయమై మన రాష్ట్ర పోలీసు అధికారులతో సంప్రదించెదరని తెలియుచున్నది. నల్లగొండ వరంగల్లు జిల్లాలలో కమ్యూనిస్టు ఉపద్రవాన్ని పూర్తిగా నిర్మూలించుటకు ఒక్కుమ్మడిగా ఉధృతమైన చర్యలు తీసుకొనబడునని కూడ తెలియుచున్నది. తెలంగాణా రెడ్డి అను ప్రముఖ నిజాంకమ్యూనిస్టు అరెస్టు చేయబడినని తెలియుచున్నది. ఇంతేగాక నల్లగొండ, వరంగల్లు జిల్లాలలో అనేక మంది కమ్యూనిస్టులు అరెస్టు చేయబడినారని కూడ తెలియవచ్చినది.

ఇండియన్ పోలీసు మెడల్

కృష్ణమీనన్‌గారికి బహూకరణ

హైదరాబాద్, జనవరి 14: హైదరాబాద్ సెక్యూరిటీ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్, సి. ఐ. డి. కృష్ణమీనన్ గారికి, మన రాష్ట్రంలో వారు చేసిన ప్రశంసాత్మకమగు సేవకుగాను, ఇండియన్ పోలీసు మెడల్ బహూకరింపబడినదని తెలియుచున్నది. మీనన్‌గారు హైదరాబాద్ పచ్చుటకు పూర్వం కోయంబత్తూరులో జిల్లా పోలీసు సూపరింటెండెంటుగా పనిచేసిరి.

ఓటును సద్వినియోగం చేయవలెను

అత్రాఫ్‌బిన్ ప్రజలకు శ్రీ కేశవరావు ఉద్బోధ

పూణాను, జనవరి 14: "నైజాం పరిపాలన అంతమయినది. మనకష్టములు గట్టెక్కినవి. ఇట్టి సమయములేనన్న నైజామును తొలగించి వేయుడు. అతడి బ్రతుకు మనచేతులలోనికి వచ్చినది. త్వరలో ఎన్నికలు రానున్నవి. ఆ ఎన్నికలలో ప్రజలకు మేలుచేయుగల ప్రతినిధులను మీరు ఎన్నుకొనవలెను. ప్రజాసేవచేయు వ్యక్తులను ఎన్నుకొని మీ ఓటును సద్వినియోగము చేయుడు" అని శ్రీ జహీరాబాదు కేశవరావు నిన్న సాయంత్రము పూణాలో జరిగిన సభలో ప్రసంగించుచూ చెప్పిరి.

శ్రీ కేశవరావుతో పూణాను ప్రజలు ఊరి బయటనుంచి మేళతాళములతో జయజయధ్వానములతో ఉపన్యాసస్థలమునకు తీసికొనివచ్చిరి. అత్రాఫ్‌బిన్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బాల్చందు శ్రీనివాసరావు కార్యక్రమమును కథ్యక్షతవహించిరి. పూణాను తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీపాండురంగాచారి కేశవరావుగారికి స్వాగతము తెల్పినతరువాత, శ్రీ శ్రీనివాసరావు ప్రసంగించుచూ, పూణాను తాలూకా ముఖ్యస్థానమైనప్పటికిని, ఊరిలో మాత్రము సక్క ప్రాథమిక పాఠశాల వున్నదనిరి. తాలూకాలలో, అన్నితాలూకాలలో వలెనే, ప్రజానీకమున కత్యవసరమైన సౌకర్యములు ఏవీ లేవనిరి.

శ్రీ కేశవరావు ఉపన్యసించుచూ ఇన్నాళ్ళు ఎవరో మనసంగతి తెలియని వారు హైద్రాబాదులో మహాభాగ్యములమధ్య నివసించుచూ, వారికి చిత్తము వచ్చిన ఖానూన్ (శాసనములు) చేసెడి వారు; కాని వారి జమానా (కాలము) అంతమయిపోయినదనిరి. మనలో నూటికి 80 మంది భూమిమీద బ్రతుకుదురు. కాని ఈ శాసనములు చేయుచున్న దొరలకు భూమినిగురించి తెలియదు. రోజుకు 24 గంటల చొప్పున రైతు ఏడాదిపొడుగునా కష్టపడినప్పటికిని, అతనికి దేశమునకు ఆహారము పెట్టుచున్నప్పటికిని, అతనికి లభించు సౌకర్యము లేవియులేవు. వానలు బాగా కురిసినచో సరిగా పంటపండును. వానకురిసి నకు లేకున్నను శిస్తు మాత్రము తప్పదు. మనగిర్దావర్లు (రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు) పొలములను సరిగా కొలువరు. పొలము యొక్క పరిమితి గిర్దావర్ ఇష్టముపై ఆధారపడియుండునేగాని, కొలతపైకాదు. బాకి క్రింద సాగుచేయుచున్న భూములపైకూడా తొమ్మిది రూపాయిలకుంచి పాతికరూపాయలవరకు శిస్తువసూలు చేయుచున్నారు. మనకరణముగారు, రూపాయకు అణాచొప్పున లోకల్ ఫండ్సు వసూలుచేయుదురు. ఈ ఫండ్సును ఏగ్రామములో వసూలుచేసిన ఆగ్రామ సౌకర్యములకొరకే వినియోగింపవలెను. కాని మనబట్టపోవుచున్నదే కాని, సౌకర్యములు మాత్రములేవు. మనలో కొద్దిమంది ధనవంతులు నానాలపద్ధతి ద్వారా బీదలను పీడింతురు. ఇదీ మనస్థితి. మనవారికి చదువులేదు. చదువుకున్నచో ఈ స్థితిని పూర్తిగా గ్రహించి ఎదురు తిరిగెదరను భయముతో ప్రజలకు విద్యాసౌకర్యములు లేకుండజేసిరి. ఆసుపత్రులసలే లేవు. ఇంతబద్మాషీ చేయగలిగినది ఈ నైజాం నవాబు ప్రభుత్వము. ఈ దొంగల దోపిడీని బాగుగాచేయుటకు తగిన అధికారులనే నైజాం నియమించుకొనినాడు.

కాని ప్రస్తుతము నైజాం కోరలు ఊడిపోయాయి. ఇంక మనకు ఇష్టమువచ్చిన ప్రభుత్వమును నియమించుకొనవచ్చును. ఈలోగా ఒక మిలిటరీ ప్రభుత్వము వచ్చినది. మనప్రభుత్వము రావలసియున్నది. త్వరలో ఎన్నికలు రానున్నవి. ప్రజలందరూ ప్రశాంతముగా తమ సమస్త స్వాతంత్ర్యము సమర్థించుచూ, ప్రజా ప్రభుత్వమును స్థాపించుకొనవలెనని శ్రీ కేశవరావు ఉద్బోధించిరి.

శ్రీ రేడ్డి రామిరెడ్డి ప్రసంగించుచూ ప్రజలందరును కాంగ్రెసులో చేరవలెనని, సౌభ్రాతృత్వానికై శాంతిమార్గముల నవలంబింపవలెనని విన్నవించిరి.

పర్యటన వివరములు

శ్రీ కేశవరావు ఉదయమే హైదరాబాదునుండి బయలుదేరి, ముందుగా మంషాబాదులో ఒక బహిరంగసభలో ఉపన్యసించిరి. తదుపరి పాబాను చూచుకొని, లాలాగూడ నగరము చేరిరి. బాలానగరములో కేశవరావుగారును కాక, రామిరెడ్డి, శ్రీనివాసరావు, పాలవాయి పుల్లారెడ్డి, భాగాతి రామారావుగారలు కూడా ఉపన్యసించిరి. తిరుగరి హైదరాబాదుకు తిరిగి వచ్చుచుండగా, కొత్తగూడ ప్రజలు కేశవరావుగారికాకును అడ్డగించి, వారిని సత్కరించి, విరాళము పెట్టిరి. రాత్రి పన్నెండు గంటలకు కేశవరావుగారు హైద్రాబాదుకు తిరిగి వచ్చిరి.

హైదరాబాద్ కోర్టుల పునర్నిర్మాణం

ప్రధాన న్యాయమూర్తి ప్రయత్నాలు

హైదరాబాద్, జనవరి 17: హైదరాబాద్‌లో గల హైకోర్టును యితర దిగువ కోర్టులను ఇండియా యూనియన్‌లోని వాటిమాదిరిగా తయారుచేయుటకు హైదరాబాద్ హైకోర్టు ప్రధానన్యాయమూర్తి గంగానాథ్ జాగారు తగు చర్యలు తీసుకొను చున్నారని తెలియుచున్నది. ఈ సందర్భంలో ప్రధాన న్యాయమూర్తులతోను ముద్దరు న్యాయవాదులతోను ఒక సంఘమును ఏర్పాటుచేసినారు. సంస్థానంలోని హైకోర్టును, దిగువ కోర్టులను పరిశీలించి, ఇండియాలోని వాటిమాదిరిగా వాటిని పునర్నిర్మాణం చేయుటకుగాను నూతన నిబంధనలు తయారు చేయవలసిందిగా యీ సంఘం ఆదేశింపబడినది. ఇంతేగాక సంస్థాన కోర్టులలో దిగబడిపోయిన పనిని పూర్తిచేయుటకు గూడ తగు చర్యలు తీసుకొని సంస్థాన కోర్టులలో తీర్పు కాకుండాఉన్న అస్పృశ్య జాబితాలను పంపవలసిందిగా ఆదేశించిరి. సంస్థానంలో గల కోర్టులను పరిశీలించుటకుగాను గంగానాథ్ జాగారు త్వరలో సంస్థానంలో పర్యటించెదరని తెలియుచున్నది.

వరంగలుజిల్లా కాంగ్రెస్ సమితి

పోటీ కాంగ్రెస్‌లో చేరే సూచన

ఖమ్మంమెట్టు, జనవరి 14: ఈ నెల 10 తేదీ పోటీ కాంగ్రెస్ నాయకులు యిక్కడకు వచ్చిన సందర్భంలో నల్లగొండ జిల్లాల ప్రదర్శనం వ్యతిరేక నినాదాలు చేయటానికై ప్రయత్నించకుండటమే కాకుండా వ్యక్తిగతంగా అట్లు చేసే యువకులను నిరుత్సాహపరచవలసిందిగా వరంగల్లు జిల్లా కాంగ్రెసు సమితివారు యీ పట్టణ కాంగ్రెస్ వారికి ఆదేశంపంపినట్లు తెలిసినది. జిల్లా కాంగ్రెస్‌లో నానాటికీ, స్వామీజీయందు విశ్వాసం సన్నగిల్లుతున్నట్లు, పోటీ కాంగ్రెస్ పట్ల సానుభూతి వృద్ధి పొందుతున్నట్లు, జిల్లా కాంగ్రెస్ సమితిని పోటీ కాంగ్రెస్‌లో చేర్చుటకు ప్రయత్నాలు జరుగుచున్నట్లు తెలియవచ్చినది.

దేశముఖ్ దౌర్జన్యము

ఓరుగల్లు, జనవరి 15: మానుకోటతాలూకాలో ఒక దేశముఖ్ రైతులపట్ల చాలా దౌర్జన్యముగ ఇంటికి ఒక మణుగు ధాన్యమును వసూలు చేసెనని, ఇయ్యలేని నాళ్లను కమ్యూనిస్టులు అని, పోలీసులకు అప్పగింతమౌతానని భయపెట్టెనని తెలిసినది. ప్రజలు కాంగ్రెసు ఆశ్రయములోను, యూనియన్ తహసీల్ దారుగారివద్ద ఫిర్యాదుచేయవలసి మొరపెట్టుకొన్నారు. ఈ దేశముఖ్ ఈ మధ్యనే పోటీ కాంగ్రెసు కార్యకర్త అయినట్లు కూడ తెలుస్తున్నది. హుస్కా కొండలో గాంధిజీ విగ్రహంతీసివేసి అయన విగ్రహమును ప్రతిష్ఠించి తలపెట్టిరి. ఈ సందర్భమున రాష్ట్రపతి డా. సీతారామయ్యగారిని ఆహ్వానించదలచి నట్లు తెలిసినది.

పదవులకై పోటీలు

ఇచ్చట పోటీ కాంగ్రెసు స్థాపించబడటంతో ఉభయ కాంగ్రెసు ప్రముఖ కార్యకర్తలు వీరి సభ్యులను పారు వారి సభ్యులను వీరు నిర్బంధముగా రాజీనామా లిప్పించుచున్నారు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షుపదవికి అసలు కాంగ్రెసులో రెండు మూడు రేర్పడి ఒక మూడు చంద్రమౌళీశ్వరరావుగారిని మరొక మూడు గంగసత్యనారాయణగారిని ఎన్నుకోవాలని ప్రచారం చేసుకొంటున్నారు. ప్రస్తుతం అధ్యక్షుడు హయగ్రీవాచారి గారిచే రాజీనామా నిప్పించుటకు చాలా ప్రయత్నములు, ఒత్తిడి కూడా జరుగుచున్నట్లు నమ్మకంగా తెలుస్తున్నది.

అలి జహీర్ ఆగమనం

ఇరాక్‌లోని భారత రాయబారి అలీ జహీర్ గారు నిన్న మధ్యాహ్నం ఢిల్లీనుండి విమానంలో హైదరాబాద్ వచ్చిరి. వీరు మిలిటరీ గవర్నరు అతిథిగా బొలారం రెసిడెన్సీ భవనంలో బసచేసి యున్నారు. ఈయన హైదరాబాద్ వచ్చుటలో గల ఉద్దేశ్యం, సంస్థానంలోని పరిస్థితులను ముఖ్యంగా పోలీసు చర్య తర్వాత మిలిటరీ ప్రభుత్వము, అధిక సంఖ్యాకవర్గమువారు ముస్లింలను చూస్తున్న ధోరణిని గురించి తెలుసుకొనుటకే నని తెలియుచున్నది. ఇతడు ముస్లిం దేశాలలో హైదరాబాద్‌ను గురించి పాకిస్థాన్ ఏజెంట్లు చేయుచున్న దుష్ప్రచారమును అరికట్టుటకుగాను అలీ జహీర్ గారికి సహాయపడ గలనని తెలియుచున్నది.

సంస్థాన ప్రభుత్వోద్యోగాలు

సంస్థానంలో ప్రభుత్వోద్యోగాలు జనాభాకు దామాషా ప్రకారము యివ్వాలనిగా హైదరాబాద్ ప్రభుత్వం ప్రభుత్వశాఖాధ్యక్షులందరికీ తాఖీదు పంపినట్లు తెలియుచున్న

భీమా చేసిన జీవితము

ఆదర్శమైన జీవితము

ప్రెసిడెంటు లాలా లక్ష్మీపత్ సింఘానియా

నేషనల్

ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్

7 కౌన్సిల్ హౌస్ స్ట్రీట్ కలకత్తా

ఒక తెలివైన సంస్థ

అగ్ని, నౌకా, ఆకస్మిక ప్రమాదములకు ఇతర సాధారణ భీమాలకు యీ దిగువ అడ్రసుకు వ్రాయుడు:

నేషనల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్

JNFTE

బ్రాంచిఆఫీసు: నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగ్సు, నేతాజీసుభాష్‌చంద్రబోస్‌రోడ్. ఎస్ప్లనేడ్. మద్రాసు

'శుభోదయ' వారి ఆంగ్లదినపత్రిక.

"ఇండియన్ రిపబ్లిక్"

19-1-1949 తేదీనుండి ప్రకటింపబడును.

19-వ తేది సాయంకాలము 5 గంటలకు

శ్రీ రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారిచే ప్రారంభోత్సవము జరుపబడును.



SPK 4378

ఖచితంగా చెప్పండి

46 YEARS OF MANUFACTURING EXPERIENCE

షాలిమార్ పెయింటు

SHALIMAR PAINT, COLOUR & VARNISH CO., LTD., Post Box 136, Madras 1.
Stockist: Sripada Narasimham Brothers
Coconada · Vizagapatam · Vizianagram · Bezwada · Rajahmundry

నోటీసు

ఏలూరు సబ్ కోర్టులో
D. P. 48/47.

మదరాసు ప్రభుత్వము C.S. 54/1941
Between :

వాది (డిక్రీహోల్డరు) : కాంట్రాక్ట్ గవర్నమెంటు Represented by its Chief Secretary.

ప్రతివాదులు (తీర్పు ఋణస్తులు) : సేటు మానందు లాల్ చంద్ సైన్.

వాదికి రావలసిన యీ నెంబరు డిక్రీబాకీకి గాను యీ దిగువ తెలియజేయబడిన ఆస్తులు ఏలూరు సబ్‌కోర్టులో 24-1-1949 వ తేదిని వుదయం 11 గంటల లగాయతు వేలం వేయబడును;

(1) పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తాలూకా కడకట్ల గ్రామంలో R. S. No. 151 యు 12-12 ట్లు, R. S. No. 152 యు 25-25 ట్లులో వున్న కడకట్ల రైసుమిల్లు అనబడే గుర్తుల రైసుమిల్లులో నిన్న అందులో ఉన్నదానిన్ని ఫిక్చర్సు నిన్ని సదరు మిల్లు తాలూకున్ను మిల్లుకు జేరివున్నట్టిన్ని భూమిలో నిన్ని సేటు రామానంద్ లాల్ చంద్ తాలూకు 2½ అణాల వాటా ఆస్తులు.

(2) పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంతాలూకా తాడేపల్లిగూడెంగ్రామం తాలూకు R. S. No. 23/2 లోని యు 0-54 ట్లులో వున్న డాబాయిల్లు యితర కట్టడములు అందుకు చేరివున్న స్థలము వగైరాలలో సేటు రామానందు లాల్ చందు తాలూకు సగము వాటా ఆస్తులు.

వేలములో ఖరీదుచేయ తలచిన వారు సదరు కోర్టులో హాజరై వేలం పాడుకొనవలెను. యితర వివరములు డిక్రీహోల్డరు వకీలువద్ద తెలుసుకొనవచ్చును.

ఏలూరు, 16-1-49 } బి. రాజగోపాలరావు, వాదితరపు వకీలు.

నోటీసు

గుంటూరు డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో
ఒ. యస్. నెం 157/48.

వాది: కె. చౌదర గౌడు, ఆక్టర్, గుంటూరు,

ప్రతివాదులు: శ్రీ లలితకళా పిక్చర్స్, మద్రాసు By its sole proprietors and the Executive Chiefs.

(1) సామినేని వెంకటరమణయ్య,
(2) మన్నవ రాధాకృష్ణశర్మ,
(3) డాక్టరు కోటంరాజు సోమయాజులు.

1, 2 ప్రతివాదులకు సమన్లు.

పై నెంబరులోని వాది మీ పయిన క్యాషియర్ పోస్టుకుగాను మీరు పంచుకొన్న సగము డిపాజిట్టు మొత్తమును బట్టుకొనుటకు చానా దాఖలు చేసినన్నాడు. 2-2-1949 తేదీలు వాయిదా వున్నది. కాన పై వాయిదా దినమున 2 ప్రతివాదులు ఉదయము 11 గంటలకు కోర్టులో హాజరై, ఆక్షేపణలు యేమైనవున్నయెడల కోర్టువారికి మనవిచేసుకోవలసినది. అలాగు హాజరుకానియెడల పరోక్షముగా విచారించి తీర్మానింపబడునని సదుమూలమున తెలుపనయినది.

(సం) హెచ్. సుబ్రమణ్యము,
16-1-1949. వాది వకీలు, గుంటూరు.

NEW CONSIGNMENT
All watches of high class swiss craftmanship and fitted with plastic band EACH GUARANTED. 3 Years



No 1 Size 7¾" ape
Jewels Chrome 32/- Rolled gold 40/-
" " Sup 35/- Rolled gold 45/-
" " 52/- Rolled gold 62/-



No 2 Size 6¾"
5 Jewels Chrome 36/- Rolled gold 42/-
7 " " Sup. 38/- Rolled gold 48/-
15 " " 55/- Rolled gold 65/-

No 3 Size 10½"
Jewels Chrome 24/- Rolled gold 30/-
" " Sup. 48/- Rolled gold 60/-
" " 70/- Rolled gold 85/-



No. 4 Size 11½"
Chrome case 16/- with second 18/-
Centre second 20/- Superior 32/-
Jewels Chrome 30/- Superior 35/-
ALARM TIME PIECE 16/-
Superior 20/-, Best 25/- Postage extra.
12½% discount on order for any 3 watches at a time.

DAVID & CO
BOX NO 11424 CALCUTTA

వ్యవసాయ కార్మికులకు సక్రమమైన జీవనభృతి

రాష్ట్రమంత్రులసభలో అధినివేశ కార్మికమంత్రి జగ్జీవనరాం ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 17: భారత ప్రభుత్వ రాష్ట్ర, సంస్థాన కార్మికమంత్రులు నేడిచ్చట సమావేశమైరి. ఈ సమావేశమునకు కేంద్రప్రభుత్వ కార్మికమంత్రి జగజీవన్‌రాం అధ్యక్షత వహించిరి. సమావేశమును ప్రారంభించుచూ అధ్యక్షులు.

"ప్రధాన విధానములన్నిటిని మిశ్చిట నిర్ణయించినట్లయితే, విభిన్న రములన కేంద్ర, రాష్ట్ర, సంస్థాన కార్మిక శాఖా కార్యదర్శులు చూడగలరు. కార్మిక శాసనములను తయారు చేయునప్పుడుకూడ మన మిట్లే చేసియుంటిమి. ఇక వివరములు వారు చూచుకొనవలసియున్నది. యేది ఏమైనట్లు న్నను సరత్రా, కార్మికరంగమందు ఒక సమైక్యవిధానము అమలులోనికి రావలసి యున్నదని నేనును, తక్కిన రాష్ట్రీయుల మిత్రులును గూడ నమ్ముచున్నాము. అట్లు జరుగని పక్షమున అనేక యిబ్బందులేర్పడి, శాసనములను చేయువారును, వాటిని అమలు జరుపువారును కూడ సక్రమముగా ప్రవర్తించుటకు అవకాశము లేకుండపోవును. విద్యాసంపత్తులు సరిగా పెంపొందని కార్మికులలోగూడ అల్లకల్లోలము చెలరేగుటకు అవకాశ మేర్పడును. ఇవి యన్నియూ విచారించిన ఒక విస్పష్టమైన సమైక్యవిధాన మేర్పడుట అవసరమని తోచుచున్నది. పరిపాలన సౌలభ్యమేర్పడుటకుగూడ ఇది "అత్యవసరము" అనిరి.

"వ్యవసాయ కార్మికులనుగూర్చి విచారించునప్పుడు మనము ముఖ్యముగా రెండు విషయములను గమనింపవలసియున్నది. ఒకటి—యుగ యుగములుగా ఈ కార్మికులకు చాల అన్యాయము జరిగియున్నది. అందుచేత, వారికి సరియైన జీవనభృతులను నిర్ణయించినవారి స్థితిగతులను చక్కబరుపవలసిన బాధ్యత మనపై నున్నది. రెండవది, దేశమునందు ఆహారధాన్యములు మిక్కిలి కొరవడియున్నవి. ఇప్పుడు జరుగుచున్న పద్ధతిని ఇతర దేశములనుండి దిగుమతులు చేసుకొనుట అసంభవము. ఈ పరిస్థితిని యెదుర్కొని మనకు కావలసిన ధాన్యమును మనము పండించుకొనవలయును. అట్లు జరుగుటకు కార్మికులెల్లరూ సంతృప్తులై పని చేయవలసిన అవసరమెంతో యున్నది. అందుచే వారికి సరియైన జీవనభృతులను కల్పించుట అత్యవసరము. ఈ విషయమై కార్మిక స్థితిగతులను బోగట్టా చేసి సరియైన సూచనలుచేసి సక్రమమైన నిర్ణయములు చేయుటకు సాయపడవలెనని, రాష్ట్ర, సంస్థానముల మిత్రులందరినీ కోరుచున్నాను. మనము ఒక నూత్నమైన సాంఘిక వ్యవస్థను నిర్మించుటకు పూనుకొనియున్నాము. ఇప్పుడు మనము చేయు ప్రతి నిర్ణయమును అందుకు దోహదముగా నుండవలయును" అనిరి.

తరువాత ఈ సమావేశమునందు, 1948 సం॥ జూన్ 30 వ తేదీకి అంతమయే సంవత్సరమునకు ప్రభుత్వమవలంబించిన కార్మిక విధానము పరిపాలన పరిశీలింపబడినది.

కార్మిక గృహసమస్యనుగూర్చి కేంద్ర ప్రభుత్వవిధానమును విస్పష్టముచేయ వలయునని సభికులుకోరిరి. కేంద్రప్రభుత్వము నుండి లభించు ధనసహాయమువచ్చిన రాష్ట్ర ప్రభుత్వముల ప్రణాళికలను వెంటనే ఆచరణలోనికి తెచ్చుటకు అవకాశముండునని తెల్పిరి. ఇందుకు సమాధానము చెప్పుచూ కేంద్ర కార్మికమంత్రి, ఈ విషయమై త్వరలో ఒక ప్రకటన వెలువడగలదని, ఈలోపున రాష్ట్రీయులు యథాశీఘ్రముగ కార్యకలాపముల కొనసాగించుచుండవలయునని తెల్పిరి.

కార్మిక రక్షణాధికారులకు, శిక్షణ నిచ్చు విషయమున కేంద్ర ప్రభుత్వము మరింత శ్రద్ధకలిగింపవలెనని సభికులు సూచించిరి.

'ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజ్' శాఖకు సంబంధించిన బాధ్యతలను నిర్వహించుటకు రాష్ట్రప్రభుత్వములు సిద్ధముగానేయున్నవిగాని, ఇందులకగు ఖర్చులన్నియూ భరింపబాలనియూ కేంద్రప్రభుత్వము తగిన ధన సహాయము చేయవలసియున్నదనియూ ఆయాసభికులు సూచించిరి.

కార్మికుల పరిస్థితులకు సంబంధించిన భోగట్టాలను సంబంధించినంతవరకు కందుజీగారు మంత్రులు రాష్ట్రీయులు భాగ్యాలు తీసుకొన్నవి. అలస్యము జరుగకుండుటకు గాను, లేబర్ కమిషనర్లు, ప్యాక్టరీ ఇన్‌స్పెక్టర్లు రాష్ట్రప్రభుత్వములకు పంపు రిపోర్టులకాపీలను ఎప్పటికప్పుడు కేంద్ర కార్మిక శాఖకు పంపుచుండవలయునని యేర్పాటుచేసిరి. వ్యవసాయ కార్మికుల పరిస్థితులను పరిశీలించుటకుగాను ఈ దినమే యేర్పాటు చేయబడినది.

(1) ముక్కుందు రాష్ట్రములలో 1200 గ్రామములలోనూ, సంస్థానములయందు 600 గ్రామములలోనూ పరిశీలనలు జరుగును. (2) ఈ భూభాగము 18 ప్రాంతములుగా విభాగింపబడి ఒకొక్క ప్రాంతమునకు ఒకొక్క సూపర్‌వైజర్ నియోగింపబడును. ఒకొక్క ప్రాంతమునందు 100 గ్రామములు చేర్చబడును. ఈ సూపర్‌వైజర్ క్రింద నలుగురు ప్రధాన పరిశీలకులు, 8 మంది ఉప పరిశీలకులు నియోగింపబడుదురు. కళాశాలల విద్యార్థులనొక్కటియూ ఇతర అనధికార సంస్థలనొక్కటియూ సహాయమునుకూడ తీసుకొనబడును.

అంతేగాక ఈ కార్మికసంఘ సమావేశ వివరములుకూడ కొంతచర్చ జరిగినపిదప సమావేశము రేపటికి వాయిదా వేయబడినది.

"రేడియోలు ఇండియాలో నేత యారు చెయ్యాలి"

సౌజా రేడియో ప్రారంభోత్సవంలో డాక్టరు పట్టాభి హితవు

చెన్నపట్నం, జనవరి 17: రేడియో భాగాలు తెప్పించి రేడియోలు కూర్చుటమే గాక భాగాలను పూర్తిగా ఇక్కడనే తయారుచేసి, రేడియోలను ఏర్పాటు చెయ్యాలనియు, భారతదేశములో పరిశ్రమల పెంపుచెయ్యాలని ఉన్నదనియు, కాంగ్రెసు అధ్యక్షులు నేటిఉదయం కేసరి కుటీరంలో ఎం. వి. శాస్త్రి గారి 'సౌజా రేడియో' కంపెనీ ప్రారంభోత్సవముచేయుచూ చెప్పిరి. జయదేవుని గీతగోవిందగానముతో సభ ప్రారంభమయ్యెను.

శ్రీమతి ఎం. వి. శాస్త్రిగారు డాక్టరు గార్కి స్వాగతమిచ్చుచూ రేడియోప్రచార ప్రాధాన్యము అందరికీ తెలిసిఉన్నదనియు, భారతదేశములో పరిశ్రమలు ఇంకను విలసిల్లవలసి ఉన్నదనియు, యుద్ధానంతరము ఆస్ట్రేలియాపరిశ్రమలు లేక, యుద్ధకాలమున బాగా పెంచుకున్నదనియు, రేడియోలు పూర్తిగా ఇక్కడ తయారుచెయ్యగల పరిస్థితులు లేనందువల్ల భాగములు తెప్పించి కూర్చుచున్నామనియు ప్రభుత్వ ప్రోత్సాహము అవసరమనియు చెప్పిరి.

డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు శాస్త్రిగారి కుటుంబముతో తమకు పరిచయము చిరకాలమునుండి ఏర్పడిఉన్నదనియు, ఈ సందర్భమున వారిసంస్థ ప్రారంభోత్సవములో తాము సంబంధము కల్పించుకొనుట తమకు సంతోషకారణమైనదనియు చెప్పిరి. ఇతర దేశములనుండి భాగములు తెప్పించి, ఏర్పాటుచేసి పారిశ్రామికముగా మన దౌర్భాగ్యస్థితిని తెలుపుచున్నదనియు, శాస్త్రిగారు మాడునాళ్లు లక్షలు పెట్టుబడిపెట్టి పూర్తిగా రేడియోలు ఇక్కడే తయారు చెయ్యవలెననిరి. శాస్త్రిగారి వ్యాపార సంస్థ దిగ్విజయముగా జరుగగలదని ఆశీర్వదించుచున్నామనిరి.

రాజాజీహాలులో ఆదివారం జరిగిన తమిళసంఘ ఉత్సవములో మీనాక్షి సుందరపిళ్ళై, కల్యాణసుందరం ప్రభృతులు తమిళరాష్ట్రమునుగూర్చి మాట్లాడిరి.

మద్రాసు లిమిటెడ్ జిల్లా కాంగ్రెసు సంఘమువారు చంగల్వరాయనగారి అధ్యక్షతను సమావేశపైన డా॥ పట్టాభిగారు చెన్నపట్నం ప్రత్యేక రాష్ట్రముగా నిర్మించవలెనని చెప్పినందుకు అసమ్మతి తెలుపుచును, కామరాజ నాడార్‌గారు పర్యంనకమిటీ సభ్యులుగా నియమింపబడినందుకు అభినందించుచును తీర్మానించిరి.

హైదరాబాదు కమ్యూనిస్టు అరెస్టు

చెన్నపట్నం, జనవరి 16: హైదరాబాదులో పోలీసులు వెతుకుచున్న తుమ్మిదేశయ్య అను కమ్యూనిస్టును నిన్న రాత్రి చెన్నపట్నంలో పూనమల్లి హైరోడ్డులోని ఒక ఆస్పత్రిలో పోలీసులు అరెస్టు చేసిరి. ఆస్పత్రిచుట్టూ పోలీసులు చుట్టుముట్టి అతనిని అరెస్టుచేసిరి. అతనిదగ్గర 1700 కరెన్సీనోట్లు దొరికినవి; నేడు అతనిని పోలీసు కమిషనర్ సమక్షంలోకి తెచ్చినారు. హైదరాబాదు తీసుకుపోయే వరకూ అతనిని ఇక్కడే రిమాండులో ఉంచినారు.

భాషారాష్ట్రాలు ఏర్పడితేనే స్వరాజ్యం అనుభవయోగ్యం

మిలిటరీ ఇంజనీరింగ్‌శాఖ పౌరఉద్యోగుల సన్మానసభలో రాష్ట్రపతి డా॥ పట్టాభిఉద్బోధ

చెన్నపట్నం, జనవరి 18: కాంగ్రెసు అధ్యక్షులు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని మద్రాసుప్రాంత మిలిటరి ఇంజనీరింగు సర్వీసెస్ పౌరోద్యోగ సంఘమువారు నిన్న సాయంత్రం ఆవడి మేళతాళములతో, 'రాష్ట్రపతి పట్టాభికై' అను జయజయధ్వానములతో తీసుకు వెళ్లి, వేలాదిమంది గొప్ప సత్కారమొనరించిరి. సన్మానపత్రము సమర్పించి అందులో నిరంతర దేశసేవాసక్తి, అకుంఠిత దేశభక్తి పట్టాభిగారిని నేటికి పట్టాభి శిష్యుని చేసినవని తెలిపిరి. సన్మాన పత్రమును చిత్రముగా అమర్చిన పెట్టెలో డిఫెన్సుశాఖ చిహ్నముగా రెండు కత్తులు జాతిజనకుడు గాంధీజీ, జాతీయ పతాకము సన్మాన పత్రమును ఇమిడ్చి యిచ్చిరి. పట్టాభిగారిని పుష్పమాలలతో ముంచెత్తివేసిరి.

డాక్టరు పట్టాభిగారు సమాధాన మొసంగుచూ ఇటుల చెప్పిరి: "నిన్నటి వరకూ ఆందోళనపరులుగా ఉన్న మనం నేడు పరిపాలకుల మయ్యాము. నిన్నటి వరకు బానిసలము. నేడు స్వతంత్రులము. నిన్నటివరకు ఆంగ్ల భాషా కోవిదులే గౌరవోద్యోగాలన్నీ నింపి మంత్రులుగా ఉంటూ ఉన్నారు. మీరు మంత్రులు కావాలంటే ఇంకా ఆంగ్లభాషా విశారదులు కావాలని మీ రనుకుంటూఉంటే పొరపాటు పడుతున్నారన్న మాట. మీరు మంత్రులు కాదలచుకుంటే మీకు తమిళ రాష్ట్రమైతే తమిళమూ, తెలుగు రాష్ట్రమైతే తెలుగూ వచ్చిఉండాలి. సమష్టి రాష్ట్రంగా ఉన్నంతవరకూ ఇంగ్లీషు తెలిసినవారే మంత్రులవుతారు. తెలుగు వాళ్లు ప్రత్యేక రాష్ట్రానికి ఆందోళన చేస్తున్నారంటే దేశపరిపాలనలో న్యాయమైన తమభాగాన్ని అనుభవించటానికే నని, ఇదిని మ్మజాతి ఉద్యమం కాదనీ చెబుతున్నాను.

కొద్దికాలంలో ఎన్నికలు వస్తున్నయి. మీలో 21 ఏళ్లు వచ్చిన వయస్కులందరికీ ఓటు ఇచ్చారు. నిన్నర కోట్లనుంచి 17 కోట్లవారికా ఓటర్లపట్టి పెరిగింది. మీరంతా విచక్షణాజ్ఞానంతో యుక్తాయుక్త పరిజ్ఞానంతో ఓట్లు వినియోగించాలి. మనకు స్వపరిపాలన ఉన్నదంటున్నాను. ఐతే, గవర్నమెంటు అంటే ఏమిటికి? పోలీసు కానిస్టేబిలా? అవును. రోడ్డుమీద పోడు చేసి లిప్పించుకో జూచినప్పుడు. గ్రామ సభా? అవును. పసులు చేలల్లో పడి బందిలిదొడ్డిలో పడకుండా తప్పించుకున్నప్పుడు. తహసీల్దారా? అవును. స్థలానికి దరఖాస్తు పెట్టుకున్నప్పుడు. జిల్లా మునసబా? అవును. డబ్బుకు గా వా వచ్చినపుడు. జిల్లా జడ్జా? అవును. హత్యచేసి పరారవుదామనుకున్నపుడు (నవ్వు) ఇందులో ఏ ఒక్కరూ ప్రత్యేకం గవర్నమెంటు కాదు. మంత్రి ఒక్కడే గవర్నమెంటా? కాదు. మంత్రికంటె ఉన్నతస్థాయిలో ఉన్నవారు ఉన్నారు. ఎవరు వారు? మంత్రులను చేసేవారు. ఆ అధికారం ఎవరికి ఉంది? ఆ అధికారం మీకే ఉంది (హర్షం) మీ ఓటే గవర్నమెంటు యజమాని దగ్గిర నౌకరు అనిగాని, డబ్బిస్తున్నారని అమ్ముకొనిగాని, ఎవరికి పడితే వాళ్లకు ఓటు వెయ్యరాదు. పైన భగవంతుణ్ణి, లోపల అంతరాత్మను చూసి ఓటు వెయ్యాలి. పిచ్చివాడికి ఓటువేస్తే పిచ్చివాడి రాజ్యం వస్తుంది. రౌడీకైతే రౌడీ రాజ్యం వస్తుంది. సజ్జనుడికి ఇచ్చారా సజ్జనుడి రాజ్యం వస్తుంది. ఎల్లాంటి ప్రభుత్వం వచ్చేది మీ పైన ఆధారపడి వుంది.

మద్రాసు శాసనసభలో ఇంతవరకు 215 స్థానాలు ఉన్నాయి. ఇప్పుడు 350 అయినయి. అందులో ప్రతిస్థానమ అభ్యర్థి మీ ఓటుకోసం మిమ్మల్ని అభ్యర్థనం చేస్తాడు. అందులో దేశసేవలో తనువు ధనాల నర్పించినవాడు, ఉత్తరుబుజువంతవుడు, అందరిలోకి హెచ్చు ఆదరపాత్రుడు అయినవాణ్ణి పిలచి గవర్నరు మంత్రిగా నేర్పరచమంటాడు. అతను మంత్రివర్గాన్ని ఏర్పరుస్తాడు. ఎన్నికలముందు చెప్పిన ప్రణాళిక హంగాలను అతను పాలించక పోతే, మీ దగ్గిరకు పదిసార్లు రాకపోతే మెరకా ఉన్నవాళ్ళన్నమాట. అన్నవస్త్రాలు పంచుకునే దారికే కొన్ని కోట్ల లోకి వస్తున్న ఈఘోర మిని ఆడవాళ్లు గూడా పంచుకోవటం మొదలుపెడితే దరి ఎక్కడికో ఈఘనస్థలన్నిట్లో పెద్దల భార్యలు భర్తలతో సంప్రదించి ఆలోచనలు జరిపి తీర్మానాలుచేస్తే ఆప్రకారమే నడుచుకుంటాము. ఈసంస్థ వృద్ధి అవుతోంది. ఇంకా శాఖోపశాఖలు వృద్ధి అయి "బాగా జరగగలదని ఆశిస్తున్నాను."

అనంతరం జనగణమన గీతంతో సభముగిసింది.

ఠీవీంద్రుని శాంతినికేతనం

రాధాకృష్ణన్ ప్రశంస

శాంతినికేతన్, జనవరి 15: అచ్చమైన భారతీయ సంప్రదాయాల కనుగుణంగా, నేర్చేవిద్య నిత్యజీవితానికి సంబంధించినది గా నడచుచున్న శాంతినికేతనం విశ్వవిద్యాలయ సంఘంగాను పర్యవసించిన విద్యాసంస్థలన్నిటిలోకీ ఉత్తమమైనదనీ, విశ్వకవి టాగూరు లేకపోయినా, ఆయన ఆదర్శములన్నీ అనుసరింపబడుచున్నవనీ సంఘాధ్యక్షులు సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడు ఇక్కడ ప్రస్తుతించెను.

ఇష్టాలు స్థలముల వేలము

పాంహూ రెసిడెన్షియల్ ఎస్టేటు

కోర్టువారి ఇన్‌స్ట్రక్షన్లుక్రింద మద్రాసు, మైలాపూరు, సెంట్‌జార్జి కోటవద్ద రోడ్డులో శ్రీ టి. టి. కృష్ణమాచారిగారి బంగాళా ఎదుటగా రాయపేటలోని శ్రీ ఎస్. వి. ఎస్. దేవస్థానమునకు చెందిన రెండుప్లాట్ల స్థలములు. ఒకటి పడిగ్రౌండ్ 419 చదరపు అడుగులు. రెండవది 8 గ్రౌండ్ల 2246 చదరపు అడుగులు సదరు ఆవరణమువద్ద 1949 జనవరి 22 వ తేది శనివారము సాయంత్రము 4 గంటలకు బహిరంగవేలములో విక్రయింపబడును.

సి. యస్. ఎం. రెడ్డి మొదలియార్,
18-1-49. సెక్రటరి.

కుష్ఠు * బొల్లి

సర్వరోగ సేవాసమస్యలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స. క్యాటలాగుఉచితం. జి.వి. రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి & కో (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥గో॥జిల్లా

'స్త్రీలు శాంతమూర్తులు కావాలి'

చెన్నపురి ఆంధ్రమహిళాసభ సత్కారానికి డా॥ పట్టాభి సమాధానం

చెన్నపట్నం, జనవరి 17: 'సంఘ సంస్కరణ శాసనములకై స్త్రీలు తొందరపడక శాంతమూర్తులు కావలెననియు, కూలంకషముగా అనుభవజ్ఞులను చర్చలు చేయించి తీర్మానములు చేసిన శాసనములు అమలు తీసుకురావచ్చునని యు, తీవ్రమైన సంస్కరణలు తెచ్చునపుడు ఎన్నికల ప్రణాళికలోచేర్చి, ఓటర్లసమ్మతి తీసుకోవలసిన అవసరము ఉన్నదనియు కాంగ్రెసు అధ్యక్షులు డాక్టరు పట్టాభిగారు నేటి రాత్రి చెన్నపురి ఆంధ్రమహిళా సభవారొసగిన సన్మానపత్రమునకు సమాధానముగా చెప్పిరి. శ్రీమతి దుర్గాబాయిగారు డాక్టరుగారికి స్వాగతమిచ్చిరి. ప్రకాశంగారు రావడంతోనే డాక్టరుగారూ పంతులుగారూ కరస్పర్శ చేసుకొనిరి. కార్యదర్శి సన్మానపత్రములో పట్టాభిగారి సుగుణ వర్ణనముచేసి వారు అనేక యుద్ధములలో ఆరితేరిన యుద్ధమూర్తిఅనియు, సరుతరబాధ్యత వహించి సమర్థులనియు తెలిపిరి. సావిత్రిరాజన్ డా॥ ముత్తులక్ష్మిరెడ్డి, బేగం అమీరుద్దీన్‌గారలు డాక్టరుగారి సుగుణముల స్తుతించిరి. శ్రీల హక్కులగూర్చి వివరించిరి.

డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు ఇట్లా సమాధానం ఇచ్చారు: మిమ్మల్నందర్ని ఇక్కడ కలుసుకోవడం చాలా సంతోషం. ఈసభలలో ఆడవాళ్లను ముందు కూర్చోబెట్టి మగవాళ్ళను వెనక కూర్చోబెట్టాట. ముందు కూర్చున్న నేల వెనక కూర్చున్న కుర్చీ సరిసమానంగా తూగుతున్నది. మగవాడికి వెనక స్థానం ఇచ్చారు. రోజులు అల్లా ఉన్నయి. ఓడలు పడవలు అవుతున్నాయి. పడవలు ఓడలు అవుతున్నాయి. స్త్రీలు పురుషులుఅవుతున్నారు. పురుషులు స్త్రీలు అవుతున్నారు. (నవ్వు) స్త్రీలకు ఆస్తులు కావాలన్నారు. విడాకులు అడిగారు. పెత్తనా లిమ్మన్నారు. పెత్తనం ఇంట్లో మీదా, మీదా? పిల్ల పెళ్లవస్తే ఆడవాళ్ళమాటే పైమాటగదా! ఇప్పుడు పెళ్లికూతురు ఇష్టపడితేనే పెళ్లి, లేకపోతే లేదు. తల్లిదండ్రులు వివాహం చెయ్యడం పోతోంది. గాంధర్వం, రాక్షసం అనేవోజులు పూర్వంఉండేవి. ఇప్పుడు స్వయంవరంలోకి దిగుతున్నారు. శకుంతల దమయంతినాటి రోజులలోకి పోతున్నారు. తల్లిదండ్రుల బాధ్యత తప్పిపోతోంది. తమంతట తామే ఇష్టపడి చేసుకుంటున్న పెళ్లిళ్లు అవటంవల్ల "నాన్న అల్లాచేశారు ఇల్లాచేశారు అనడానికిల్లేదు. ఎవరితాత వాళ్ళదే కావలసిందే.

మీ సన్మానపత్రంలో స్త్రీల కోర్కెలు హక్కులూగూర్చి చెబుతూ హిందూస్మృతి క్రోడీకరణ వచ్చేసమావేశంలోనే వచ్చేట్లు చెయ్యమన్నారు. ప్రధానమంత్రి మీకు అనుకూలమైన మనిషిఅయినా అతను ఎంత ఉద్యుక్తతి చూపిస్తున్నా వచ్చేది బడ్జెటు సమావేశమైనందువల్ల, కార్యక్రమమంతా శాస్త్రీయంగా, నిర్ణయం అయిపోయినందువల్ల వేరేవ్యవహారం ఎత్తుకోవడానికి లేదు. కనీసం ఆరువారాలైనా చర్చ జరిగితేనే గాని ఇది శాసనం అవడానికి వీలు లేదు. పైగా దీనికికొన్ని ఆక్షేపణలు ఉన్నయి. దేశంలో రాజకీయ, ఆర్థిక, సాంఘికమార్పులుచేసేటప్పుడు ఎన్నికల ప్రణాళికలోపెట్టి, ఓటర్ల అనుమతి సంపాదించడం శాసనసభా సంప్రదాయం. అంతేగాదు, ఇప్పుడుండే శాసనసభ రాజ్యాంగాన్ని నిర్ణయించడానికి ఎన్నుకోబడిందిగాని సామాన్యశాసన పరివర్తనచేసేసభ కాదని ప్రజాపరిషదధ్యక్షులు రాజేంద్రప్రసాద్‌గారు తాత్కాలికంగా దీన్నిఆపుదల చేశారు. ఎల్లాయినా ఇప్పుడే జరగాలంటే కష్టం.

"ఆడపిల్లలకు ఒకవంశం అస్తిలో భిన్నాలన్నారు. అయితే మగకుంకలు అసభ్యవిందనిస్తారా అని. నా భయం. ఆడపిల్ల అత్తింటికి వెళ్ళితే పుట్టింటికి రాదు. పెనిమిటి ఇంట్లో రాణివాసం అలవాటవుతుంది. పెనిమిటిదగ్గర వున్న స్వతంత్రం బిడ్డలపుట్టుక పుట్టింటికి వస్తే సాగదు. అందులో కోడలు పెత్తనం వస్తుంది. తనూ ఒక అత్తింటికోడలేనని, తనూ ఒక అధికారం చెలాయిస్తున్నాననీ మరిచిపోయి ఈర్ష్యతో వుంటుంది. ఇల్లాంటి సందర్భంలో మగవాళ్ళయినా కాపరానికి వస్తారులే మలబారులోలాగ. లేదా ఆడవాళ్ళయినా కాపరానికి వస్తారులే. మళియాళదేశంలో చెల్లెలు ఆస్తి మగవాడు అనుభవిస్తాడు కాని భార్య ఆస్తి అమ్ముడానికి ఆర్భాటానికి హక్కు లేదు. ఆ పిమ్మట యాదిమీ చేస్తాడో మగాంధ్రదేశమా వుంటుందో మీరే తెల్పండి. మళియాళదేశంలోగూడ పరిస్థితులు మారినయి. ఒకతల్లికి పుట్టినపిల్లలు ఆస్తులు పంచుకోణి చేస్తున్నారు. పూర్వపు సంప్రదాయాలు, మర్యాదలు, వ్యవహారాలు మారిపోతున్నాయి. మనలోకూడా మారిపోతున్నాయి. స్త్రీల హక్కులను కాదనలేక చేస్తేమిటి? మారక తీరకోగలరు. దేశం సాహెబాగారికీ సంగతి ప్రత్యేకం చెప్పనక్కరలేదు. పల్లెలలో ఒక పెనిమిటి పల్లెలు భార్యలు చేసుకోవచ్చు. దాన్ని సంస్కరించమని ఆడిమి అడిగవచ్చు. మేము తప్పక సంస్కరిస్తాం. వనకటికి అక్బరుకాలంలో బైరాంఖాన్ అనే సర్వసేనాని వున్నారు. ఆతను మునిషికి నల్గురు పెళ్ళాలు వుండాలన్నాడు. ఒకావిడవంటకు, ఇంకో ఆవిడ సంభాషణకి, మరో ఆవిడ పక్షకక్షి, నాల్గో ఆవిడ దబ్బలు తినడానికి, (నవ్వు). నాల్గో ఆవిడనుకొట్టేటి దెబ్బలతో మిగతా ముగ్గురూ భయభక్తులతో మెలగడానికి అని. అది కావాలంటే ఆ ప్రకారం చేస్తాం. లేదా ఏకపత్నీవ్రతం కావాలంటే అదీ వస్తుంది. మీరూ శాసనసభలో వుంటారు. కూర్చొని కావాలో అడిగి చేయించుకోవాలి.

మేక్పూరానుంచి ఒకావిడవచ్చి 'మీ హిందువులకే సంస్కరణ చేస్తారు' మా ముస్లింలకు ఎందుకు చెయ్యరు అన్నది. నాకేమీ పాలుపోలే. మీరడగలేదు. అడిగితే మీకూ వస్తాయన్నా. హిందూ స్త్రీలకు కావాలని ఎవరడిగారన్నది? మహిళా సమాజాలు అన్నా. అంటే జుట్టు కత్తిరించుకొని రెవికలు బుజాల్లోకి పోయి, పెదమిలకు గోళ్ళకు రంగులు వేసి, ఎక్కడ బూట్లు వేసుకొని తిరిగే వాళ్లేనా స్త్రీ సమాజాలని ఈలేగేది అన్నది. నేను తప్పించుకో చూశా. స్త్రీ నేర్చుకోని చాతుర్యం ఏమి ఉన్నది? ఇది నేననటం లేదండి. కాళిదాసే అన్నాడు (నవ్వు) విచారించగా ఆయన భర్తకు ఇద్దరు భార్యలు ఉండగా మూడో భార్య ఆవిడ అని. ఆ విడి భర్త పంపితే వచ్చింది గాని ఆవిడంటట ఆవిడ రాలేదని తేలింది.

ఇక సమష్టి కుటుంబం మానేసి వ్యష్టి ఏర్పాటు చెయ్యకుంటున్నారు. సమష్టి కుటుంబం సహకారసంఘం లాంటిది. భీమాకంపెనీ వంటిది. కార్మిక వర్గం మాదిరిది. పరస్పర సహాయం పరోపకారం సహయోగంతో కూడి ఉన్నది. అయితే ఢిల్లీలో ఒక సోదర్డూ అహ్మదాబాద్‌లో ఇంకో సోదరుడూ ఉంటూ, కుటుంబంలో అన్న దమ్ములు కెక్కలమ్ముకొని తలో చోట ఉంటూండే రోజుల్లో, టెలిఫోను, టెలివిజను వచ్చిన ఈ రోజుల్లో ప్రత్యేకం పాత సంప్రదాయాలే పట్టుకు ప్రాకులాడి లాభంలేదు. కాలాన్ని బట్టి మార్చుకోవాలి.

ఇప్పుడు అమలులో ఉన్న మన ధర్మశాస్త్రం నాల్గు విధాలుగా ఉన్నది. మితాక్షర ప్రకారం కడుపులో ఉన్నది, మగపిండం అయితే వంతు ఉంటుంది. మయూఖ ప్రకారం బిడ్డ పుడితేగాని హక్కులేదు. తండ్రి పోయాకే హక్కు. కొత్తి కొత్త న్యాయమూర్తులు వచ్చి కొత్తి కొత్త నిర్ణయాలిస్తున్నారు. సదాశివయ్యరు గారితో సంఘ సంస్కరణ ప్రారంభమైంది. సుందరయ్యరు గారితో మళయాళీలూ 'నూనె-తిండి' వచ్చినయి. యువతీ వివాహాలు అశాస్త్రీయమని సంబాబు హైకోర్టు తీర్పు వచ్చాక శారదా బిల్లు వచ్చింది. స్త్రీ సమాజాలు, బ్రిటనులోని చర్చి కౌన్సిలులాగ, జర్మనీలోని ఎకనమిక్ కౌన్సిల్‌లాగ తమ తమ సమస్యల అనుభవజ్ఞ సంఘాల నియమించి, కూలం కషంగా చర్చ చేయించి సరియైన సూచనలు చేస్తే మన శాసనసభలలో గూడా తూ,చ,తప్పకుండా అమలు చేయిస్తాము. పూర్వాచార సంప్రదాయములను, ఆధునికా చారాలను సమన్వయం చెయ్యాల

గంటల పంచాంగం

సర్వధారి సం॥ పౌష బ॥ పంచమి

1949 సం॥ జనవరి 19 బుధవారం

బు॥ ఎంనము ప12-40 ఉ॥ సా॥7-41వర్జ్యం రా॥ 3-11 ల 4-41 కు.

బు॥ షష్ఠి జనవరి 20 గురువారం

సు॥ షష్ఠి ప10-20 ఉ॥ సప్తమి సా॥ 6-10 వర్జ్యం రా॥ 1-49 ల 3-20 కు.

ఆంధ్రపత్రిక

సర్వధారి సం॥ పౌష బ॥ పంచమి

బుధవారం

కాంగ్రెసువారికి ఆదేశములు

"నైతికవర్తన" గురించి కాంగ్రెసువాదులకు కాంగ్రెసు అధ్యక్షులు పట్టాభి సీతారామయ్యగారు ఇచ్చిన ఆదేశములు ప్రకటితమైనవి. జయపూరు కాంగ్రెసు తీర్మానమును అనుసరించి ఈఆదేశములు రూపమును పొందినవి. వీటిని గమనించిన కాంగ్రెసువాదులు ఏ చర్యలకు లోనగుచున్నది వెల్లడి అగుచున్నది. లేనియెడల ఈ ఆదేశములకు అవనరముండెడిది కాదు. తమ అనుయాయుల లోసములను ఈ విధముగ వెల్లడించి వాటిని దిద్దుకొనవలసినదిగ హెచ్చరించగల రాజకీయపక్షము ఒక్క కాంగ్రెసు మాత్రమే. ఆ ధైర్యము ఒక్క కాంగ్రెసుకు మాత్రమే కలదు. కాంగ్రెసు మొదటినుండియు నైతికనడవడి ప్రాధాన్యతను నొక్కి చెప్పుచూ వచ్చినది. స్వరాజ్య సంపాదనకు సాధనములను, సత్య అహింసలను,నిర్వచించినది. అంతే కాక, స్వాతంత్ర్యపోరాటము జరుగుచున్నంతకాలము, అప్పటిప్రభుత్వమునకు సంబంధించిన ఉద్యోగమును గాని, బిరుదునుగాని అంగీకరింపకూడదని శాసించినది. పదవులకు, ఉద్యోగములకు వ్యామోహితులై తాము నియమించుకున్న నిర్దిష్ట నడవడిని అనుసరింపజాలరేమో అను భయముతో ఆనియమములను ఏర్పరచుకొనిరి. స్వరాజ్యప్రాప్తి అనంతరము, కాంగ్రెసు నిర్మించదలచిన సాంఘిక వ్యవస్థకు అట్టి వర్తనే కాంగ్రెసువాదులకు అవసరము. ఆ ఉద్దేశముతోనే ఈ ఆదేశములు ఏర్పాటుచేయబడిన వనవచ్చును.

జయపూరునందు ఆమోదింపబడిన తీర్మానము, కాంగ్రెసువాదులు నైతికవర్తనమందు ఇతరులకు మార్గదర్శకులుగ నుండవలెనని హెచ్చరిక చేసినది. కాంగ్రెసు అధ్యక్షులు జారీచేసిన ఆదేశములు, ఇతరులకు మార్గదర్శకులుగ నుండుటకు అనుసరించవలసినవి. కాంగ్రెసువాదులెవరూకూడ ఉద్యోగముల విషయమున, ఎగుమతి, దిగుమతి పర్మిట్లను, లైసెన్సులను పొందువిషయమున మంత్రులకు సిఫార్సులు చేయకూడదని ఆదేశింపబడినది. ఏ అధికారికి-ముఖ్యముగా,పోలీస్, న్యాయశాఖకు సంబంధించినవారికి వారి ఉద్యోగ నిర్వహణలో సిఫార్సులు చేయకూడదనిది. లైసెన్సు బోర్డులందు సభ్యత్వమువచ్చుటవల్ల ప్రాప్తించిన అధికారమును సొంతమునకుగాని, ఆప్తులకు గాని దుర్వినియోగము చేయకూడదని, అలాకానిపక్షములో వారినిఆబోర్డు నుండి వైదొలగమననలసి యుండునని సూచింపబడెను. ఈ హెచ్చరికలేగాక ఇతర హెచ్చరికల అవసరము కూడ ఎంతో యున్నది. తమ అధిక్యతను దుర్వినియోగము చేసిన కాంగ్రెసువాదులనేకులు కలరు. ఆ దేశములందు. తెలిపినట్లు "లంచగొండితనము, బ్లాక్ మార్కెట్టులను గురించి ప్రసంగించెడివారే వాటికి లోనగుట కన్దు." కాంగ్రెసువాదులమను ధీమాతో స్థానికాధికారులపై అధికారముచేయువారు లేకపోలేదు. దీనివల్ల కాంగ్రెసు ప్రతిష్ఠకు దెబ్బతగులుచున్నదనుటలో సందేహము లేదు. కాబట్టి కాంగ్రెసుపేరిట లబ్ధిపొందుటకు చేయుప్రయత్నములను అరికట్టవలసియున్నది. వాస్తవమునకు మంత్రులకన్న ఇతరకాంగ్రెసువాదులపైన ముఖ్యముగ కాంగ్రెసుసంస్థలందు అధికారమునందున్నవారిపైన ఈబాధ్యత ఎక్కువగాయున్నది. వారే మంత్రులకు మార్గదర్శకులుగ నుండవలసిన వారు. మంత్రిపదవులు ఆమోదముతో పూర్వము కాంగ్రెసువాదులందున్న ఏకీభావము, సమష్టి యత్నము నన్నగిలినవి. వర్గములు ఉద్భవించినవి. కాంగ్రెసు ప్రతిష్ఠ నిలువవలెనన్న ప్రస్తుతమున్న అంతఃకలహములు అంతరించి పూర్వమున్న ఐక్యభావము పెంపొందవలెను. ఒక విధముగా కాంగ్రెసువాదులెవరూ నర్తకరంగమునందు దిగవలదనే ఈ ఆదేశముల తాత్పర్యమని చెప్పవచ్చును. దానితోపాటు పర్మిట్లు లైసెన్సులు ప్రత్యక్షముగ పరోక్షముగ ఆశించెడివారు, కాంగ్రెసునందు ఎవ్విధమైన పదవిని కూడ ఆశించకూడదని చెప్పవలసియున్నది. అట్టివారిని ఆ పదవుల నుండి నిషేధించవలసి యున్నది. కేవలము కాంగ్రెసువాదులు మార్గదర్శకులుగ నుండవలసినదనుటే గాక, వారిని విస్పష్టముగ భలానివి చేయకూడదని చెప్పుట వల్ల ఈ అర్థము తప్పనిసరి అవుచున్నది. ఇవి ఎంతవరకు అనుసరింపబడునో చూడవలసియున్నది.

ఇండోనీషియానుండి 40 వేల డచ్చి సైనికుల ఉపసంహారం

ఈ సంవత్సరంలోగా సంభవమట

హేగ్, జనవరి 17: పశ్చిమ యూరోపియన్ రాజ్యసమాఖ్య రక్షణ సంఘాధ్యక్షుడైన లార్డ్ మాంట్ గోమరీ తమను అడిగిన సైన్యమును సప్లై చేయవలెనను సంకల్పముతో, హాలండ్ ప్రభుత్వం, ఈ సంవత్సరం ఇండోనీషియానుంచి 40 వేల సైన్యమును ఉపసంహరించవలచుచున్నట్లు, డచ్చి ప్రభుత్వోద్యోగి ఒకరు నేడు నెల్లడించెను. ఇండోనీషియాలో వున్న డచ్చిసైన్యం చిక్కుపడిపోవుటచే, యింతవరకు మాంట్ గోమరీ అడిగినంత సైన్యమును సప్లై చేయుట పడలేదనిగూడా యీయన తెలిపెను.

ఇండోనీషియాలో, డచ్చి సైన్యం, పదాతి, నేవలు, 85000. దీనికి తోడుగా నెదర్లాండు తూర్పుదీవుల సైన్యం 34 వేలున్నది. ఈ 34 వేలలో నూటికి 60 మంది ఇండోనీషియన్లు. హాలండ్ లో, సైనికరక్షణ పొందిన నలభయి మూడున్నవి. ఇవిగాక 24 వేలమంది దక్షిణకు పంపింపబడియున్నారు. పశ్చిమ యూరోపియన్ రాజ్యసమాఖ్య రక్షణ క్రింద హాలండ్ సప్లై చేయవలసిన పరిమితిని యీ సైన్యం సరిపోదు. పశ్చిమ యూరోపియన్ రాజ్యసమాఖ్యయెడ హాలండ్ బాధ్యతలేగా జ్ఞప్తిచేసి వాటిని నెరవేర్చవలసినదిగా హాలండ్‌ను అడుగుచుంటే, మాంట్ గోమరీ యిప్పుడు హాలండ్ వచ్చినాడని, 1947 నవంబరులో వచ్చినప్పుడే, హాలండ్ ఒక పొరాట్రూపు దళమును, ఒక సాయుధ కవచదళము అనేక విమాన దళములను, సప్లై చేయవలెనని, మాంట్ గోమరీ కోరియున్నాడని, డచ్చి ప్రభుత్వోద్యోగి తెలిపెను.

రైల్వే సమ్మెకు సంఘాల అనుకూలం

వివిధ ప్రాంతాల వోటింగు ఫలితాలు

బొంబాయి, జనవరి 17: జి. ఐ. పి. రైల్వే పనివారు జరిపిన సమ్మెబాలటులో ఇప్పటికి వోటుచేసిన 14,554 మందిలో 113 మంది మాత్రమే సమ్మెకు ప్రతికూలముగా వోటుచేసిరి. జి. ఐ. పి. రైల్వే పనివారి సంఘములో 31,293 మంది సభ్యులున్నారు. ఇంకను 18 కేంద్రముల నుండి వోటు ఫలితములు రావలసి యున్నవి. అవి రేపు రాత్రికి రాగలవు.

బి. బి. సి. ఐ. రైల్వే పనివారిలో 9,000 వోటు చేసిరి. వారిలో 8,000 సమ్మెకు అనుకూలముగానూ, 20 మంది ప్రతికూలముగానూ వోటు చేసిరి. మిగిలిన వోట్లు రద్దు అయిపోయెను. ఈ యూనియనులో 16 వేల మంది సభ్యులున్నారు. వీరందరి వోట్ల ఫలితములు రేపు రాత్రి తెలియును.

కమ్యూనిస్టులు నడుపుచున్న ఎస్. ఐ. రైల్వే పనివారి సంఘములోని 20,363 నుండిలో 41 మంది మాత్రమే సమ్మెకు ప్రతికూలముగా వోటు చేసిరి.

కాన్పూరులో జరిగిన ఇ. ఐ. ఆర్. (ఈస్టిండియా రైల్వే) పనివారి సమ్మెబాలటులో 1,320 మంది సమ్మెకు అనుకూలముగానూ, 20 మంది ప్రతికూలముగానూ వోటు చేసిరి.

నాగపూరులోని జి. ఐ. పి. రైల్వే పనివారిలో 299 మంది సమ్మెకు అనుకూలముగానూ, 28 మంది ప్రతికూలముగానూ వోటు చేసిరి.

నాగపూరులోని బి.ఎన్. ఆర్. పనివారింకను బాలటు పూర్తి చేయలేదు. ఇక్కడ పనివారికి రెండు యూనియనులున్నవి.

"ఆసియా కూటమి ఏర్పడినా తప్పులేదు"

(1 వ పేజి తరువాయి)

భారతదేశం రావడం. ఆసియా మహాసభను గురించి సముత్సాహంగా మాట్లాడుతూ ఎ. పి. ఐ. విలేఖరితో రోములో ఇట్లనెను. ఈ మహాసభ ఒక నూతన చరిత్రను సృష్టించును. ఈరకమైన మహాసభ జరుగుటకిదే ప్రథమం. 1947 లో పండిట్ జవహర్ లాల్ యేర్పాటుచేసిన ఆసియా రాజ్యముల అనధికార మహాసభకు యిది సహజ సిద్ధమైన ఫలితం. ఇప్పుడిది అధికారయుతమైన మహాసభ. ఆసియారాజ్యముల ప్రభుత్వములను ప్రజలను, సమైక్యపరచుటకు జరిగే యత్నమిది.

జనవరి రోములో క్రితంవారం వాషింగ్టన్‌లో ఉన్నాడు. ఆసియా రాజ్యముల మహాసభయెడ పశ్చిమరాజ్యముల అభిప్రాయములను తెలుసుకోగల అవకాశం ఆయనకు చిక్కినది.

ఇండోనీషియా సమస్యపై తాను చెప్పగలిగినది, భద్రతామండలిలోనే చెప్పితినని రోములో అనెను.

ఇండోనీషియా సమస్యా పరిష్కారమునకు కొన్ని ప్రతిపాదనలు అప్పుడే సూచింపబడుచున్నవను డోహోగానను విషయంమాట్లాడుచూ, ఏ రాజ్యములు, ఏప్రతిపాదనలు చేసినప్పటికీ సరే, అసలు మానవ స్వాతంత్ర్యమునే మూలసూత్రమును సవ్యమైన హామీ ఉన్న ప్రతిపాదనలను ఆసియారాజ్యములు సంతోషపూర్వకముగా ఆహ్వానించునని రోములో అనెను.

రోములో తనవంట తనకొడుకును గూడా తీసుకొనివచ్చెను. పొరుగు వారిని చూచి వారినిగ్రహించగలగునట్లు చేయుటకే పిల్లవానిని రోములో తనవంట తెచ్చినది.

ఢిల్లీ మహాసభకు వచ్చుచున్న ప్రతినిధులు

ఆస్ట్రేలియా. సర్దార్ నజీబుల్లా ఖాన్ బర్మా, క్వానియన్, యు. విన్. ఆస్ట్రేలియా, బాల్టన్, మూడీ, ఇరాన్, ఇస్పాందియారీ, ముటాఇడీ, సింహళం. జయర్నాయకీ, వైద్యనాథన్.

పాకిస్థాన్: సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్, ఇక్రాముల్లా ఖాన్ హిల్లాలీ, ఫిలిప్పీన్స్. జనవరిలో జరుగుతుంది; న్యూజిలాండ్, పాన్ హాన్ ఇగ్లిఫ్, (పరిశీలకులు) చైనా, లోబియాలున్ (భారతదేశంలో చైనా రాయబారి)

ఈజిప్టు: ఇస్మాయిల్ కౌరూ లోజేసిరియా: సైజాం ఎల్ కుద్సీ, జనారత్, ఎల్ సుల్టీ, విధోపియా, ఒరియన్యాటమర్ ఫ్రాంహాం. బెల్జీ అలెనియా, మాంఫాక్, ఎల్ అవాసీ, రామన్. మహమ్మద్ ఎల్ అర్మీ, మహమ్మద్, మహమ్మద్ ఇసానల్ ఇరాక్. అబ్దుల్ ఖాదర్ ఎల్ గిలాని లెబనాన్, మహమ్మదాలీ. హాజుల్ నేపాల్. సంషేర్ జంగ్ బహదూర్. సయాం: డిప్యూటీ విదేశాంగ మంత్రి.

కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టుల ఘోరకృత్యాలు

ప్రభుత్వం సహించదని సభానాయకుని సమాధానం

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు

చెన్నపట్నం, జనవరి 17: మద్రాసు అసెంబ్లీనాయకులు బెజవాడ గోపాలరెడ్డిగారు కాశేశ్వరరావుగారి ప్రశ్నకు నేడు సమాధానము చెప్పుచూ కృష్ణాజిల్లా ఈరుళ్ళపాడు గ్రామంలో 40 మంది కమ్యూనిస్టులు అరెస్టు చేయబడిరనుండు కాలం అయ్యాక వదలివేయబడినవియు, 1948 జూలై 2-వ తేదీన శ్రీ వాసిరెడ్డి వీరప్రసాద్‌గారు సత్య చేయబడిరనియు, నేరస్థులు దొరకలేదనియు చెప్పిరి. విడుదల చేయబడిన కమ్యూనిస్టులు విశ్రాంతి లముగా వీరవిహారము చేయుచూ కాంగ్రెసు వారిని గతమూడు మాసాల్లో 25 మందిని చంపినసంగతి ప్రభుత్వమునకు తెలియునా అనగా తెలియదని సమాధానమిచ్చిరి. అనుదినము కమ్యూనిస్టుల ఘాతుక కృత్యములగూర్చి నివేదికలు వచ్చుచున్నమాట వాస్తవమనియు, ప్రభుత్వమువాటిని సహించదనియు, తగు చర్య తీసుకోగలదనియు చెప్పిరి. కమ్యూనిస్టులు పోలీసులకు లంచములిచ్చి తప్పించుకు పోతున్నమాట తెలియునా అని సుబ్బారావుగారు అడుగగా తెలియదని మంత్రిగారనిరి. కమ్యూనిజం ఎందుకు పెరుగుచున్నదని అన్వార్‌గారడుగగా అది జగద్విదితమేనని, నీలం సంజీవరెడ్డిగారు ప్రభుత్వము కఠినచర్య తీసుకున్నచో హత్యలెట్లు పెరుగునవగా తగు జాగ్రత్తపడినను, దురదృష్టవశముగ కొన్ని హత్యలు జరుగుచున్నవనియు లేస బందోబస్తు చేయబడుననియు మంత్రిగారనిరి.

హైద్రాబాదులో పోలీసుచర్య ముగిసిన మీరట సందిగామ తాలూకాలో కమ్యూనిస్టుల దౌర్జన్యవిధానము నగ్నతాండవమాడుచుండుటవల్ల కాంగ్రెసువారంతా ప్రాణభీతిచే బెజవాడ పారిపోయివచ్చిన సంగతి మంత్రిగారికి తెలియునా అని కాశేశ్వరరావుగారడుగగా గౌరవసభ్యులే పలుమారులు ప్రభుత్వమునకు వివరములు తెలుపుచుండెననిరి. నిన్న మొన్న గూడా నివేదికలు రాలేదా అనగా వచ్చుచునే ఉన్నవనిరి.

కొత్తపేట హత్యకేసు

బెజవాడ కొత్తపేటలో 18 వ తేదీన కాంగ్రెసువారికి కమ్యూనిస్టులకు జరిగిన పోరాటములో ఇద్దరు కమ్యూనిస్టులు మరణించిరనియు, 16 మంది అరెస్టు చేయబడిరనియు, వారిపై నేరము లారోపించబడినవనియు కాశ్వేశ్వరరావుగారికి సమాధానముగా సభానాయకులు తెలిపిరి. హత్య చేసినవారు ప్రోగ్రెసివ్ కాంగ్రెసువార్టి వారని తెలియునా అనగా తెలియదనిరి. బెజవాడలో కాంగ్రెసువారు అహింసను త్యజించినారా యని ముస్లిం సభ్యుడడుగగా లేదని మంత్రిగారనిరి. హత్యఅయిన వారు కమ్యూనిస్టు లైనందున దర్యాప్తు మానినారా అనగా లేదనిరి.

తెనాలి మున్సిపాలిటీ

తెనాలి మున్సిపాలిటీ అసమర్థముగా నడచుచున్నందువల్ల దాని నెందుకు రద్దు చెయ్యరాదో తెలుపవలసినదనీ చెయ్యమని తన విధుల నతిక్రమించినందున ఎందుకు తప్పించరాదో తెలుపవలసినదనీ ప్రభుత్వము నోటీసు జారీచేసినదనియు, వారి సమాధానములు ప్రభుత్వమువారాలోచించుచున్నారనియు స్థానికశాఖామంత్రి కల్లూరి చంద్రమౌళిగారు సభాంగారి ప్రశ్నకు సమాధానముగా తెలిపిరి.

బస్సుల పర్మిట్లు

నాగరాజ మణిగారికి రవాణామంత్రి సమాధానమిచ్చుచూ పెద్దలు, బ్రాంచ్ కరుల నందున కొత్తమార్గాలపై పర్మిట్లు ఇచ్చుటలేదని చెప్పిరి. జిల్లాలలో ఇప్పటికే బస్సులను ప్రభుత్వము తీసుకొను సంకల్పము లేదనిరి.

చేనేతవారి ఇబ్బందులు

ఎన్. ఎం. ఆర్. సుబ్బరాయన్‌గారు సమాధానముగా మాధవమీనన్‌గారు చేనేతపనివారి ఆదాయం తగ్గిపోయినమాట నిజమేననియు, కంట్రోళ్లు పెట్టి, సహకారసంఘాలు స్థాపించి వారి ఆదాయాన్ని వృద్ధి చెయ్య దలిచిరనియు, పాకిస్థాన్‌కు ఎగుమతి చేయు సందర్భమున భారత ప్రభుత్వముతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుచున్నవని చెప్పిరి.

పాకిస్థానుకు డబ్బు

1945-48 లో ఎత్తివేసిన నిధి క్రింద 80 వేలు వసూలుచేసి 47 లో పాకిస్థాన్‌నిధికి 25 వేలు మలబారునుంచి ముస్లింలు పంపిరని గోవిందన్ నాయర్‌గారికి సభానాయకులు సమాధానమిచ్చిరి.

అలియ సంతానబిల్లు

అసెంబ్లీలో మంత్రి మాధవమీనన్ ప్రతిపాదన

మదరాసు, జనవరి 18: మధురాసు అసెంబ్లీ సభ్యులు యీనాటి స్పీకరు శ్రీ జి. శివషణ్ముగంపిళ్లగారి అధ్యక్షతను సమావేశమైనది. ప్రశ్నోత్తరాలనంతరం సలాంగారు లేచి, రెవిన్యూమంత్రి శ్రీ కళావంకట్రావుగారి రాజీనామా విషయమై ప్రభుత్వంగాని, మంత్రిగాని ఏదైనా ప్రకటనచేయనున్నారాయని యీ విషయమై పల్లు అపోహలున్నందున సరియైన పరిస్థితి తెలుపుట అవసరం కాదా యని ప్రశ్నించిరి.

సభానాయకుడు శ్రీ బి. గోపాలరెడ్డిగారు ప్రత్యుత్తర మొసగుచూ రాజీనామా అంగీకరింప బడినమీదట అట్టి ప్రకటన చేయవలసిన అవసర మేర్పడును గాని అంతకుముందు కాదనిరి.

అనంతరం శ్రీ బి. గోపాలరెడ్డిగారు 1945-46 సం॥ ప్రభుత్వం వ్యయ మొనర్చిన అదనం ఖర్చు మొత్తాలకు సంబంధించిన పబ్లిక్ అకౌంట్సుకమిటీ నివేదికను సభవారి ఎదుట పెట్టుచూ దానికి అంగీకారమును కోరిరి. పైన తెలిపిన 1945-46 సంవత్సరమున అడ్మినిస్ట్రేషన్ పరిపాలన యుండి అసెంబ్లీ లేకపోయినందున వెనుకటి ఖర్చులకు యిపుడు అసెంబ్లీ అంగీకార మొసగవలసి యున్నదని పరికిరి.

1945-46 సంవత్సరమున యీ అసెంబ్లీ లేని కారణమున అప్పటి ఖర్చులను ఆమోదించుటకు యీ అసెంబ్లీ సభ కన్నా ఏ మినహాయింపు ఉన్నదని శ్రీ పి. నటేశన్‌గారు ప్రశ్నించిరి. అట్టి ఖర్చులు అపుడు గవర్నరు ఆమోదించవలసియుండెననియు అసెంబ్లీ సభ శాశ్వతమైన సంస్థ కావున వెనుకటి పద్దులను కూడా ఆమోదించుటకు హక్కు కలదని కూడా మంత్రి గోపాలరెడ్డిగారు అనిరి.

విదేశ మంత్రి మాధవమీనన్‌గారు మదరాసు అలియసంతానబిల్లును కొన్నిలు సభచే ఆమోదింపబడిన దానిని, అసెంబ్లీవారు ఆలోచనకు తీసుకోవలెననిన్ ప్రవేశపెట్టుచూ మలబారు దక్షిణ కనరా ప్రజల ఆస్తి సంక్రమణ విషయమై సంతానములకు గల హక్కులను క్రమపరచుటకు యీ బిల్లు తలపెట్టబడియున్నదనిరి.

పెయిస్ కరంత్ హుసేన్ గోవిందనాయర్‌గారు బిల్లును బలపరచిరి. మంత్రి బి. మాధవమీనన్‌గారు ప్రత్యుత్తర మొసగిన మీదట బిల్లును క్లాజువారీగా సభవారు ఆమోదించిరి.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు బిల్లును గూర్చి మాటలాడుతూ మలబారు న్యాయశాసనమునకు ప్రత్యేకముగా సంబంధించే యీ బిల్లు యెడల సభ్యులందరూ ఆసక్తిచూపక పోవడంలో వారికి దానివిషయమై ఎట్టి అశ్రద్ధగాని లేదనిన్నీ ఆ శాసనం ప్రత్యేకముగా మలబారుకు సంబంధించినదిగా యున్నందుననే మలబారు దక్షిణకనరాసభ్యులు మాత్రమే అభిప్రాయాలు ప్రకటించుట సరిగానే నున్నదనిరి. ఇట్టి ప్రత్యేక ఆచారాలు భాషలుకల ప్రాంతాలు మనరాష్ట్రంలో నుండుటవల్లనే భాషారాష్ట్రాలు ఏర్పడుట అవసరమనే వాదనకు బలముచేకూరుచున్నదని శ్రీ విశ్వనాథంగారు యీ సందర్భమున పలికిరి.

శ్రీ వైద్యనాథయ్యర్ మంత్రి శ్రీ ఏ. బి. షెట్టిగారుకూడా బిల్లును బలపరచిరి ఆ పైన సభవారు బిల్లును శాసనముగా ఆమోదించిరి.

మంత్రి శ్రీ గోపాలరెడ్డి పర్యటన

మదరాసు, జనవరి 18: ఆర్థికశాఖామంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు జనవరి 22 వ తేదీ రాత్రి మదరాసునుండి బయల్దేరి, బెజవాడకు మచిలీపట్నమునకు వెళ్లి జనవరి 24 వ తేదీ ఉదయం మదరాసుకు తిరిగివస్తారు.

కరాచీలో ప్రసిద్ధహిందూ ఆలయం దోపిడి

న్యూఢిల్లీ, జనవరి 17: కరాచీలోని స్ట్రీట్ రోడ్డులోనున్న పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయము సంక్రాంతి (జనవరి 13) నాటిరాత్రి దోచబడినట్లు ఢిల్లీలోని సింధురాష్ట్ర హిందువులకు వార్త వచ్చెను. చిన్న విగ్రహములు పగులగొట్టబడి, పంచలోహ విగ్రహములు తస్కరించబడెను.

ఆహార సంఘాలు

శ్రీ నాగరాజమణికి సమాధానంగా ఆహారమంత్రి తాలూకా, జిల్లా ఆహార సలహా సంఘాలనుమాత్రం పునరుద్ధరించదలవానని, గ్రామసంఘాలు ఉండవనీ, చెప్పిరి. ఆహారం లేనప్పుడు వారిసలహా ఎందుకనగా ధాన్యసేకరణకు పంపిణీకి అవసరమనిచెప్పిరి. కృష్ణాజిల్లాలో ప్రభుత్వం 17-8-0 బస్తాధర నిర్ణయించినా మిల్లులు కలసి కట్టుగా 16-8-0 మాత్రమే చెల్లింపులు కిస్తామంటున్నమాట తెలుసాఅని కాశేశ్వరరావుగారు అడుగగా మంత్రిగారు మాట్లాడలేదు.

గుర్రపు పందెములపై జూదం నిషేధం

శాసనంపై అసెంబ్లీ చర్చ

చెన్నపట్నం, జనవరి 18: గుర్రపు పందెములపై జూదము నిషేధించు సిటీ పోలీస్ అండ్ గేమింగ్ ఆక్టు సవరణపై సెలక్టుకమిటీ నివేదికను నేడు మధ్యాహ్నం మంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారు శాసనసభలో ప్రవేశపెట్టిరి. పందెములకు సంబంధించిన ఎట్టి సమాచారమును పత్రికలలోగాని కరపత్రములలోగాని ప్రచురించరాదని ఈ సవరణవలన నిషేధించబడును. ఈ సవరణను వెంటనే ఈ సంవత్సరమే జరుపవలెనని శ్రీ కె. టి. కోసల్రాంగారు సూచించిరి. బీదం ఆమీరుద్దీన్‌గారు ఈ సవరణను పరిశీలించుటకు సెలక్టుకమిటీకి ఎందుకు ఒక సంవత్సరం ఆలస్యంపట్టిందో తెలియుట లేదనిరి. వెంటనే నిషేధం అమలుజరగాలని ప్రజలు అభిప్రాయపడుచున్నప్పటికీ ప్రభుత్వం ఇంకవరకూ అమలు జరుపకుండుట నీతికాదనిరి. ఈ సంవత్సరం గుర్రపుపందెములు అయిపోయేవరకూ అమలు జరుపకూడదని ప్రభుత్వంలోపల కుట్రపన్ని ఇట్లు చేసిందనిరి. ఇప్పుడు పందెములు పూర్తికాగానే పందెములనే పూర్తిగా రద్దుపరచవలెనని చెప్పిరి.

శ్రీ వైద్యనాథయ్యర్‌గారు ప్రకాశంగారు మొదటి బడ్జెట్ ప్రతిపాదించిన నాటినుంచీ గుర్రపు పందెములవల్ల వచ్చు అన్యాయార్జనను బడ్జెట్‌లో చేర్చరాదని ఆందోళన చేయుచున్నప్పటికీ, ఈనాటికీ అది సంభవించలేదు సరికదా, ప్రభుత్వం ఒకవిధంగా ప్రోత్సహించుచున్నదని చెప్పిరి. గుర్రపుపందెముల ప్రవేశానికి ప్రత్యేకంగా బస్సురవాణాకూడా ఈ సంవత్సరం ఏర్పాటు చేసి ఆర్జన వృద్ధిచేసుకుంటున్నారు. వి. ఐ. మునిసామిపిళ్ళైగారు ప్రభుత్వ జూద్యమును విమర్శించిరి. అన్వర్‌గారు ప్రస్తుత నిషేధంలో ఫుట్‌బాల్‌పూల్ మొదలైనవానినికూడా చేర్చవలెననిరి. రేస్‌క్లబ్‌లను పూర్తిగా నిషేధించవలెననిరి. గుర్రపు పందెములను పూర్తిగా నిషేధించకుండా, పందెములపై జూదమాడదలచువారినిమిత్తం ఆప్రాంతములో చాలఖరీదైన టిక్కెట్లు పెట్టి ప్రవేశమిచ్చి, అనవసరంగా ధనమునులేక చేసినవారి వద్దనుంచి ప్రభుత్వం ఆ ధనమును జూదముపైన్నుంచి రూపములో వసూలు చేయవలెనని శ్రీ యన్. యస్. వరదాచారిగారు సూచించిరి, పత్రికలు పందెములగురించి ఫలితములుతప్ప ఇతర సమాచారమును ప్రచురించరాదని చెప్పిరి. ఈ జూదములో బీదవారు పాల్గొనకుండ ప్రభుత్వం ఇట్టి పరిస్థితి నవలంబించి తీరవలెననిరి. చర్చ ముగియకముందే సభ నరువారం ఉదయానికి వాయిదా వేయబడినది.

కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గం

చెన్నపట్నం, జనవరి 18: చెన్నరాష్ట్రశాసనసభ కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గం నిన్నరాత్రి 8 గంటలకు ప్రధాని రామస్వామి రెడ్డిగారిఇంటిలో వారి అధ్యక్షతన క్రింద జరిగింది. ప్రస్తుత శాసనసభా సమావేశంలో రానున్న శాసనములు హిందూ ధర్మాదాయముల శాసనం, మొదలగువానిని గురించి చర్చ జరిగినది. అన్ని శాసనములనూ పార్టీలో చర్చించుటకు చివరకు నిర్ణయింపబడినది.

థార్ కమిషన్ నివేదికను పార్టీ సమావేశంలోనూ, శాసనసభలోనూ చర్చింపవలెనని శ్రీ కె. ఆర్. కరంత్ సూచించిన ప్రతిపాదనపై చర్చజరిగింది. ముగ్గురు కాంగ్రెస్ అగ్రనాయకులు తుది నిర్ణయం చేయువరకూ చర్చ జరుపరాదనినిర్ణయించబడినది.

మద్యనిషేధం అమలుజరిపిన ప్రాంతాలలో బెల్లం మొదలగునవి తయారు చేయుటకుగాను కల్లుతీయుటకు అనుమతించవలెననువిషయమై తంగస్వామి, కోసల్రాంగార్లు చేసిన ప్రతిపాదన పరిశీలించుటకు గాను ఒక ఉపసంఘం నియమించబడింది.

శాసనసభ్యుల రోజువారీ అలవెన్సును రు.7-8-0 నుండి రు.12-8-0 కు హెచ్చించవలెనని నిర్ణయించిరి.

కళావెంకట్రావుగారికి ప్రజాపరిషత్ సభ్యత్వం

మదరాసు శాసనసభల కాంగ్రెసు పక్ష కార్యవర్గంవారు సోమవారం రాత్రి మదరాసు ప్రధాని రామస్వామి రెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై గోపాలరెడ్డిగారి చే ప్రజాపరిషత్తు రాజీనామా నిప్పించి వెంకట్రావుగారిని తన స్థానంలో పంపుటకు తీర్మానించిరి. భారీకమిటీ నివేదికపట్ల నిరసన తెలుపవలసిన ప్రస్తావన రాగా కొన్ని నాయకుల సంఘనివేదిక వచ్చు వరకు ఆగవలెనను అభిప్రాయము తెలుపబడెను. శాసనసభ్యులకు 1½ శాతం డ్రాయింగ్ అలౌన్సు ప్రయాణాలకు ఇచ్చుటకు తీర్మానించిరి. కాంగ్రెసు ప్రభుత్వము, పార్టీ ప్రతిష్ఠ దెబ్బతిన్నదనియు, దానిని పునరుద్ధరించుమార్గము లాలోచించవలెనని ఒక కాంగ్రెసుసభ్యుడు నోటీసుయిచ్చినా తీర్మానముపై విరామము తెలుపవలసినదిగా అతనిని కోరుటకు తీర్మానించిరని తెలియుచున్నది.

ఆసియా రాజ్యసభ ఐక్యరాజ్య సమితికి ఆదర్శ ప్రాయము

ఇండోనీషియా ప్రభుత్వము నెహ్రూకు వ్రాసిన లేఖ

ఢిల్లీ, జనవరి 18: ప్రస్తుత జకార్తా పరిస్థితులలో సుమత్రాలో ఏర్పడిన ఇండోనీషియా ఆగంతుక ప్రభుత్వము ఇండియా ప్రధాని పండిత నెహ్రూకు యీ క్రిందిరీతిగా లేఖవ్రాసెను. ఈ లేఖలోని విషయములన్నియు రేడియోద్వారా సుమత్రానుండి అందజేయబడెను. ఢిల్లీలోనున్న ఇండోనీషియా ప్రతినిధియగు డా॥ సోగార్నో నాగారు నిన్న పండిట్ నెహ్రూకు యీ లేఖను అందజేసిరి. ఈ లేఖపై సారిపుద్దీను ప్రవీర నెగారుగారు సంతకముచేసిరి. సోకార్నో అరెస్టుచేయబడిన అనంతరం ప్రస్తుత ఆగంతుక ప్రభుత్వమునకు వీరే సుమత్రాలో ఇండోనీషియా ప్రభుత్వాధిపతిగా నున్నారు. వీరి లేఖలో యిట్లు వ్రాసిరి.

ఆసియాఖండ రాజ్యాలసభ అయిక్యరాజ్యసమితికిని, భద్రతామండలికిని ఆదర్శప్రాయమై వ్యవహరించవలెను. అట్లాంటిక్కు ప్రణాళికలోని ధర్మసూత్రములను అనుసరించి అంతర్జాతీయ సహకారమును అయిక్యరాజ్యసమితి పెంపొందింపజాలక పోయెను. భద్రతామండలి ఆ ధర్మసూత్రములను ఆత్మగతము చేసికొనలేకపోయెను.

భద్రతామండలి ఇండోనీషియా విషయములో ఏమియును చేయజాలక యున్నది. సామరస్యసంఘమును ఏర్పాటుచేయుటకంటె భద్రతామండలి చేసిన ఎక్కువ సహాయము లేదు, అనేక సందర్భములు జపానువారి దురాక్రమణ నెదిరించి వచ్చినవారి నిరంకుశత్వమును వలసరాజ్యాధికారకాంక్షను ఎదిరించి పోరాడి నిలువబడిన యీ యిండోనీషియా రిపబ్లికుప్రభుత్వమునకు ఆసియారాజ్యాల సభ సమర్థంగా తోడ్పడగలదని ఆశించుచున్నాను.

పెరల్ హార్బరుమీద జపానువారు హఠాత్తుగా విమానదాడి జరిపినట్లుగా డచ్చివారు ఇండోనీషియామీద దండెత్తిరి. ఆ ఫిలిప్పైన్ పద్ధతుల మూలంగా తాము గెలువగలమని డచ్చివారు భ్రమించుచున్నారు. (యు ప్రె)

మీరు ఇండోనీషియాకు తోడ్పడ సంకల్పించినందుకు మీకు మేము కృతజ్ఞతాబద్ధులము.

డర్బాను అల్లరుల విషయ సేకరణ

భారత ప్రతినిధికి ప్రభుత్వాదేశం

న్యూఢిల్లీ, జనవరి 17: ఇండియా ప్రభుత్వమువారు జోహాన్స్‌బర్గులో ఇండియా హైకమిషనర్ కార్యాలయ కార్యదర్శి అయిన ఆ. టి. వారిని డర్బాను వెళ్లి అక్కడి జాతిక ల

డర్బాన్ కల్లోలంపై విచారణకు ప్రత్యేక సంఘం

దక్షిణాఫ్రికా ప్రభుత్వ నిర్ణయం: ఇప్పటివరకు 111 మంది మరణం

కేప్‌టౌన్, జనవరి 17: డర్బాన్ కల్లోలాలకు గల కారణములను విచారించుటకు, ఒక విచారణ సంఘమును నియమించుటకుగాను నిర్ణయించియున్నామని, దక్షిణాఫ్రికా ప్రభుత్వము నేడొక ప్రకటన చేసియున్నది.

"విచారణ వెంటనే జరుపబడును. ఈ కల్లోలములకు గల కారణములన్నియు విచారించుటకు సరియైనవారిని నియమించుచున్నాము. ఈ విచారణ సంఘ సభ్యుల పేర్లను త్వరలో ప్రకటింపగలము" అని దక్షిణాఫ్రికా ప్రధాని మలాన్, మంత్రివర్గ సమావేశము పూర్తియైన వెంటనే ప్రకటించియున్నాడు.

"డర్బాను నంగరమునూ, తత్పరిసర ప్రదేశములయందునూ, ఆఫ్రికా దేశీయుల మధ్యనూ భారతీయుల మధ్యనూ, చెలరేగిన యీ కల్లోలములవార్తవిని ప్రభుత్వం మిగుల ఆందోళన చెందుచున్నది" అని ఆ ప్రకటనలో తెలుపుచున్నాడు.

"అల్లరిగుంపుల దుండగములను, తీవ్రముగా అణచివైచి శాంతి భద్రతలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వముపై నున్నది. ఇందుకుగాను అవసరమైన జాగ్రతలు వెంటనే తీసుకొనబడినవి. డర్బాను నుండి తిరిగివచ్చిన మంత్రులు సి. ఆర్. స్వార్ట్స్, యఫ్. సి. యిరాస్‌మిత్‌లు తమ నివేదికలు ప్రభుత్వమునకు అందజేసియున్నారు. వీరి భోగట్టా విరామములు విన్న తరువాత, పరిస్థితి అదుపులో నున్నదని తెలుసుకొని ప్రభుత్వము తృప్తి చెందుచున్నది.

ఆ కల్లోలములలో నష్టపడినవారికి వెంటనే సహాయము చేకూర్చవలసిన అవసరమున్నది. ఇందుకుగాను నేటాల్ పరిపాలకుని ద్వారా యేర్పాట్లు జరుగుచున్నవి. ప్రభుత్వము నేటాల్ రాష్ట్ర పరిపాలనను శ్రద్ధతో చూచుచున్నది. వివరములు ప్రత్యేకముగా స్వీకరించుటకు, ప్రజాక్షేమ శాఖా కార్యదర్శి నేటాలుకు పంపబడియున్నాడు" అని ఆ ప్రకటనలో తెలుపబడినది.

ఇప్పటికి డర్బాన్ కల్లోలములలో మరణించినవారు 111 మంది యని తేలుచున్నది. దగ్ధపరచబడిన ఇండ్లలోను పడిపోయిన యిండ్ల క్రింపను ఇంకా అనేకమంది చనిపోయి యుందురని తలంపుచున్నది.

ఎల్లరకు లభించిన యీ ప్రాంతమంతయూ నేడు ప్రశాంతముగానున్నది. కడచిన అర్ధరాత్రి సమయమున కాటో మానర్ ప్రాంతమున 4 గురు ఆఫ్రికనులు ఒక భారతీయుని యింటికి నిప్పు పెట్టుటకు ప్రయత్నించుచుండగా అరెస్టు చేయబడిరి. అర్ధరాత్రికి పూర్వము భారతీయులు ఒక దేవీయుని, ఒక స్త్రీని చంపివేసిరి. ఇందుపై నలుగురు భారతీయులు అరెస్టు చేయబడిరి.

కడచినరాత్రి భారతీయుల గృహములు మరి నాలుగు తగులబెట్టి వేయబడినవి. చాలమంది ఆఫ్రికనులు నేడు పరులలోనికి వెళ్లిరి. దగ్ధపడి సర్వనాశనమైపోయిన కొంపలు చూచుకొనుటకు భారతీయులు పోలీసు రక్షణలో ఆ ప్రాంతమునకు కొద్ది కొద్దిగా వస్తున్నారు.

బాష్పవాయువునూ, తుపాకులనూ, సాయుధశకటములనూ ఇచ్చి 2000 మంది పోలీసు, మిలిటరి సిబ్బందులను ఆ ప్రాంతమున కాపలా వేసిరి. ప్రశాంతమైన వాతావరణము యేర్పడినదని నమ్మకము కలుగువరకు ఆదళములు నచ్చటనే యుండుదురని ప్రభుత్వము, పరిపాలకసంఘమునకు హామీ నిచ్చియున్నది.

డర్బాను పోలీసులకు ఆవల నెలకొల్పబడిన 7 కాందిశీక శిబిరములలోనూ 30,000 మంది భారతీయులున్నారు. వీరికి రక్షణ సహాయము చేయింపగలమని ప్రభుత్వము చెప్పుచున్నది. ప్రస్తుతము వీరు పురపాలక సంఘరక్షణలోనున్నారు.

జనరల్ స్మట్స్ నేడు తిరిగి కేప్‌టౌనుకు వచ్చియున్నాడు. "శనివారంనాడు రాండ్ పాన్‌టౌన్‌లో ప్రసంగించుచూ ఈ అల్లరులబాధ్యతయంతి యూ ప్రభుత్వముపైనని మీరు తెల్పియున్నారా?" అని ప్రశ్నింపగా "లేదు" అని చెప్పియున్నాడు. "దక్షిణాఫ్రికా అవలంబించుచున్న "జాతి నైపుణ్యములరాజకీయ విధానము" నకు ఇవి ప్రత్యక్ష ఫలితములు "అని మంత్రి అనియున్నాడు" అనిరి.

అల్లరులపై ఎట్టి వ్యాఖ్యానమూ చేయుటకు ఆయన నిరాకరించుచున్నాడు.

ఈ అల్లరుల సందర్భమున అరెస్టుచేయబడిన, యూరపీయనులు, భారతీయులు, ఆఫ్రికనులూ మొత్తం ఒక వందకు పైనిలుకు న్యాయస్థానమందు హాజరుపెట్టబడియున్నారు. వీరందరిమీదా, కొంపలుతగులబెట్టుట, దొంగతనము, రివాల్వారులు కత్తులు ఇతర ఆయుధములూ కలిగియుండుట మొదలగు నేరములు మోపబడినవి. అత్యవసరమైన బందోబస్తు కార్యక్రమములోనుండి, పోలీసుసాక్షులు న్యాయస్థానమునకు హాజరుకాలేకపోవుటచే విచారణ వాయిదా వేయబడినది.

ఇంకా 870 మంది యూరోపియనేతరులు అరెస్టుచేయబడి జైళ్లలోనున్నారు. వీరి విచారణకూడ ముందుజరుగవలసియున్నది.

ఢిల్లీ కాంగ్రెస్ తీర్మానం

న్యూఢిల్లీ, జనవరి 17: ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెస్ సంఘము దక్షిణాఫ్రికా భారతీయులపై జరిగిన రాక్షసకార్యములు ఖండించుచూ భారతదేశమంతటా "దక్షిణాఫ్రికా చర్యల ఖండన దినము" జరుపవలెనని రాష్ట్రపతి అడేంచుచూ ఒక లేఖను నిన్న యించవలెనని తీర్మానించినది.

గాంధినిధికి మధుర మిల్లుల విరాళం

మధుర, జనవరి 17: మధుర మిల్లు యజమానులు గాంధిస్మారక నిధికి రు. 58165లు విరాళమిచ్చిరి. మొత్తము నిధి కేంద్ర సంఘమునకు (పరిశ్రమల శాఖకు) పంపబడినది.

పాకిస్థాన్ సైన్యసేనాని సర్ ఫ్రాంక్ మెస్సీ, కర్నూలు విల్సన్ గారలకు ఢిల్లీలో గవర్నర్ జనరల్ రాజాజీ ఆతిథ్యమిచ్చినప్పటి ఛాయాచిత్రం.

మనవాణిజ్యరంగంలో నైతికసూత్రాల ప్రాధాన్యం

వ్యాపారవర్గముల బాధ్యత: సన్మానసభలో రాష్ట్రపతి హెచ్చరిక

చెన్నపట్నం, జనవరి 18: దేశ ఆర్థికస్థితిని సుస్థిరం చేసి, కాలపరిణామానుసారం వస్తుకలోకం ప్రవర్తించకపోతే, పీడితప్రజలలో ఓర్పు క్షీణించి కమ్యూనిస్టు ప్రాబల్యం ఎక్కువై నారిముప్పు అని వార్యం కాగలదనీ, వర్తకులందరూ అవినీతికరమైన పూర్వదురభ్యాసములను విడిచి నిజాయితీ నేర్చుకోవలసియున్నారనీ రాష్ట్రపతి డా॥ పట్టాభి సీతారామయ్యగారు నిన్న సాయంకాలం చెన్నరాష్ట్రములోని వాణిజ్యసభలు సన్మానమిచ్చిన సందర్భంలో హితవు చెప్పిరి.

ఆంధ్ర వాణిజ్య సభాధ్యక్షులు సుంటూరి నరసింహారావుగారి అధ్యక్షతను సభ జరిగింది. విందు అనంతరం ఆంధ్ర వాణిజ్య సభ, హిందూస్తాన్ వాణిజ్యసభ, మద్రాసు వాణిజ్యసభ, ముస్లిం వాణిజ్యసభ, దక్షిణ భారత వాణిజ్యసభ, తమిళ వాణిజ్యసభల తరఫున దక్షిణ వాణిజ్య సభాధ్యక్షులు శ్రీ కచాపశేషగారు సన్మాన పత్రమును చదివి రజత పేటికలో రాష్ట్రపతికి సమర్పించిరి. పరిశ్రమలను, బాంకులను, కంపెనీలను ప్రభుత్వం స్వాధీనపరుచుకొనుచున్న విధానం అనవసర వేగముతో జరుగుచున్నదనీ, ఇది దేశానికి ఆర్థికంగా క్షేమంగాదనీ సన్మానపత్రంలో చెప్పబడింది. ఎగుమతి దిగుమతుల విషయంలో ప్రభుత్వ విధానం దేశానికి హాని కలిగించుచున్నదని చెప్పిరి.

రామానాథ సాగర నిర్మాణమును ప్రస్తుతమునకు నిలిపివేయుటకు పనులు ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రధాన అవసరంగా పరిగణించి వెంటనే పిల్మాణమును ప్రారంభించవలెనని సూచించిరి. గడచిన సంవత్సరం విశేషాలనుంచి ఆహార పదార్థములను కొనుటకు ప్రభుత్వం ఎంతధనం వెచ్చించిందో, అంతకంటే ఎక్కువ పెట్టి నట్లయితే ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగి పోగలదని అందులో చెప్పబడింది.

శ్రీ సుంటూరు నరసింహారావుగారు పట్టాభిగారు, ఆంధ్రదేశ ఆర్థికాభివృద్ధికి చేసిన సేవను ప్రస్తుతించిరి.

డా॥ పట్టాభిగారు సన్మానమునకు సమాధానమిచ్చుచూ, భారత ప్రభుత్వవిధానము సక్రమమైనదనని వాదించిరి. దేశంలోని ధనవంతులు, పారిశ్రామికులు వర్తకులు అందరూ ప్రభుత్వానికి సహకారంచేసినగాని దేశానికి ఆర్థికదుస్థితి, తత్ఫలితంగా కమ్యూనిస్టుముప్పు అనివార్యమని చెప్పిరి. బ్రిటిష్ పరిపాలన అంతం కాగానే దేశంలో ఆర్థికపరిస్థితి క్లిష్టతరమయింది. ప్రజలఇక్కట్లకు మితిలేదు. పీడిత ప్రజ ఎంతోకాలం ఈ పరిస్థితులను సహించజాలరు. అప్పుడే ప్రజలలో సామ్యవాదం పాతుకుపోతున్న సూచనలు గోచరిస్తున్నవి. పరిస్థితిని గమనించి ప్రజల ఈ సామ్యవాదవాంఛను కొంతవరకూ సంతృప్తిపరచిన గాని సామ్యవాదమనే సర్పము అందరినీ మించివేయగలదని డా॥ పట్టాభిగారు హెచ్చరించిరి. ప్రభుత్వం ఈ దృష్టితోనే పరిశ్రమలు మొదలైనవానిని స్వాధీనపరుచుకొనుటకు బకవిధానం అవలంబించింది. ఒకపక్షం ఈ విధానం అనవసరంగా అతివేగంగా అమలుజరుగుచున్నదని ప్రభుత్వాన్ని విమర్శించుచుండగా, మరొక పక్షం చాల జాప్యంగా జరుపుచున్నదని విమర్శించుచున్నారు. రెండిటికీ అనుకూలమైన మధ్యమార్గం సర్వవిధముల క్షేమకరమైనది. అట్టి విధానమునే ప్రభుత్వం ఇప్పుడు అనుసరించుచున్నది. వాస్తవానికి ముఖ్య పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనపరచేదేమీ లేదు. వాణిజ్య పారిశ్రామికలోకం చేతిలోనుంచుటకు తావులేదు. దేశ ఆర్థికపరిస్థితిని సరిదిద్దినట్లే ఇట్టి నిబంధనలు రాకపోయెనేని, ముఖ్యంగా వాణిజ్యలోకం ఆనియాంత్రణలో వ్యవహరించుచున్న విస్తర జ్వాలను మాడాలి.

ప్రజల ఆర్థికదుస్థితిని తొలగించి కమ్యూనిస్టు ప్రమాదాన్ని మధ్యమార్గంలోనే అరికట్టుట సులువు, వివేకమైన పని అని డా॥ పట్టాభిగారనిరి. వర్తకులు పూర్వదురభ్యాసాలను మానవలెను. తుదకు కొలతల్లో మోసంచేసినే ఇంతవరకూ మనకళ్లెంలో వర్తకులు లాభాలు వాటించినారు. ఆనాలలో రాసులు, సెయ్యిలో కొవ్వుపదార్థాలు మొదలైనవి సంకరంచేసి వర్తకం చేసినందుల్లనే లాభాలు వారికి అపారంగా వచ్చినవి. మోసం, దగా కొప్పకాశేలమని భోట్టవించి వర్తకలోకం తరంతరువాత తరం ఈ పద్ధతుల నవలంబిస్తూ వచ్చినవి. అందువల్లనే ఈ దేశంలో సహకార సంస్థలు పోటీ చేయలేకున్నవి. ఇకనుంచైనా వార్తకు లీరు నభ్యాసాలను మాని, ప్రజల చుస్థితిని తొలగించినగాని విప్లవం రప్పదు. రాజకీయాలలోను, వాణిజ్యంలోనూ నీతి సూత్రాలు కొలాను సుణంగా మారవలెను. కాంగ్రెస్ ఇటీవల సూచించిన సర్వజన సహకార సంపద్వృద్ధి విధానం (కో ఆపరేటివ్ కామన్‌వెల్త్) సాధనకై ఉపయోగించి వర్తకులు పారిశ్రామికులు కొందరైన వారందరూ కృషి చేయవలసి యున్నదనీ, కేవలం స్వార్థ లాభాశయం ఇకనుంచి విడిచిపెట్టవలసి యున్నదనీ డా॥ పట్టాభిగారు చెప్పిరి. అందులో మహమ్మదాలీగారి సందేశములతో సభ ముగిసినది.

కాశ్మీర్ యుద్ధవిరమణ ప్రతిపాదనపై పాకిస్థాన్ వ్యాఖ్య: ఢిల్లీలో ఆశ్చర్యం

మధ్యవర్తిసంఘం చర్చించిన అంశములకు భిన్నంగా వున్నదని అభిజ్ఞుల భావన

న్యూఢిల్లీ, జనవరి 17: కాశ్మీర్ మధ్యవర్తిసంఘం గత ఆగస్టు 13 న తేదీన చేసిన తీర్మానమీదనూ, ఈ జనవరి 5 వ తేదీన చేసిన యుద్ధవిరమణ ప్రతిపాదనలమీదనూ నిన్న పాకిస్థాన్ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యానం ఢిల్లీవర్గాలలో అత్యంతాశ్చర్యమును కలిగించినది. పాకిస్థాన్ ప్రకటనలో చెప్పబడిన అనేక అంశములు మధ్యవర్తిసంఘం ఉభయప్రభుత్వములతోనూ జరిపిన చర్చల రికార్డులకు భిన్నంగా ఉన్నవనీ, ముఖ్యంగా—అజాద్ కాశ్మీర్ సేనలను నిరాయుధులను చేయవలెననుట తమ తీర్మానోద్దేశ్యం కాదని మధ్యవర్తి సంఘం స్పష్టంగా తెలియజేసినది అన్న అంశంలో అసలు విషయాలు చాల విపరీతంగా పెట్టబడినవనీ అభిజ్ఞవర్గాలు భావిస్తున్నారు.

పాకిస్థాన్ ప్రభుత్వం ఈ ప్రకటన చేయటానికి ముఖ్య కారణం, ప్రధాని నెహ్రూ, మధ్యవర్తి సంఘ సభ్యులు యుద్ధవిరమణ ప్రతిపాదనలపై జరిపినచర్చలను వివరిస్తూ భారత ప్రభుత్వం రెండు ప్రకటనలు చేయుటమేనని, దీనిపలన అనుకోవలసి వస్తున్నది. భారత ప్రభుత్వం రెండు ప్రకటనలలోనూ, తాత్కాలికుల మీద మధ్యవర్తి సంఘ ప్రతిపాదనలకు ఆమోదించినదీ, వాటిని డా॥ లాజారో ప్రభృతులు ఎట్లు ఆమోదించినదీ, వివరించినది. భారత ప్రభుత్వం ఈ ప్రకటనలను కోల్బన్ (కమిటి కార్యదర్శి శ్రీ రెమెర్క్ ప్రతినిధి)చేత పాకిస్థాన్ ప్రభుత్వమునకు పంపించినది. కోల్బన్ ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నాడు. ప్రతిపాదనల సారాంశమును తెలియజేస్తూ కొత్త ప్రకటన చేయబడినదికనక, ప్రజలకు ప్రతిపాదనల వివరాలన్నిటిని తెలియజేయటం ఉచితమని భారత ప్రభుత్వం భావించి పాకిస్థాన్ ప్రభుత్వమునకు తెలియజేయగా, పాకిస్థాన్ ప్రభుత్వము దానికి అంగీకరించినది. కాబట్టి మొదట అంగీకరించబడినట్లే ఈ ప్రతిపాదనల వివరాలు భారత ప్రభుత్వంచే ప్రకటింపబడినవి కాని వివాదములను లేవనీయుటకు కాదు.

ఆగస్టు 13-వ తేదీ తీర్మానము యుద్ధవిరమణ, పాకిస్థాన్‌సైన్యాల ఉపసంహరణ మొదలగు అంశములపై చెప్పబడినది. ఆ తీర్మానము విషయమై భారత ప్రభుత్వ వైఖరిని వివరిస్తూ ప్రధాని నెహ్రూ, అప్పుడు మధ్యవర్తి సంఘాధ్యక్షుడుగా నున్న కాథ్‌బర్టుకు ఒక లేఖను వ్రాయవలెను. మధ్యవర్తి సంఘ తీర్మానము నందు జరుపునప్పుడు గానీ, వ్యాఖ్యానించినప్పుడు గానీ, ఈ క్రింది అంశములు జరుగరాదని ప్రధాని నెహ్రూ రనలేఖలో స్పష్టపరిచి యుండెను.

(1) పాకిస్థాన్ సేనలు ఖాళీ చేసిన భూభాగములపై కాశ్మీర్ ప్రభుత్వమునకు అధికారము సంక్రమించు విషయమై ఇప్పుడు ఎట్టి ప్రసక్తి రాకూడదు.

(2) అజాద్ కాశ్మీర్ ప్రభుత్వమును గుర్తించుట జరుగకూడదు.

(3) యుద్ధ విరమణ కాలములో పాకిస్థాన్ సేనలు ఖాళీచేసిన ప్రాంతములపై పెత్తనము ఏర్పాటు కాశ్మీర్ ప్రభుత్వ హక్కులను ఏ విధంగానూ బాధకము కాకూడదు.

కాశ్మీర్‌లో ఉండవలసిన భారతీయ సైన్యములు విదేశ దురాక్రమణలను, అంతరంగిక కల్లోలములనూ నివారించుటకు తగినంత బలముతో నుండవలెనని ప్రధాని నెహ్రూ స్పష్టపరచెను. అజాద్ కాశ్మీర్ సైన్యముల నవివ్యక్తు విడుదలై, ఎటువంటి సందేహమునకు తావులేకుండా భారత ప్రభుత్వ వైఖరిని తాను చేసిన ప్రకటనలో స్పష్టపరచి ఉన్నది.

స్మారకనిధిపట్ల అశ్రద్ధ: పట్టాభిగారి విచారం

చెన్నపట్నం, జనవరి 18: "ప్రజల హృదయంలో గాంధీజీ స్మృతి ప్రభాకరం వెలుగుచుండా? ఏ కారణంచేత వారి పవిత్రస్మృతిని శాశ్వతంగా అంకితం చేయడానికై స్థాపింపబడిన నిధికి ప్రజలు ధన మివ్వలేకపోతున్నారు? ఇవ్వవలసిన ప్రజలకు లోపమా? లేక సమూలు చేయవలసిన నాయకులలో లోపమా?" అని రాష్ట్రపతి డా॥ పట్టాభిగారు నిన్న సాయంకాలం వాణిజ్యసభ విందు సందర్భంలో ఉపన్యసించుచూ ప్రశ్నించారు. ఆంధ్రదేశంలో నిధికి రు. 3800 మాత్రం వసూలైనట్లు విని చాలా విస్మయపడినట్లు పట్టాభిగారు చెప్పారు. ఇకనైనా ఒక రూపు వరకూ నిరీక్షించకుండా అందరూ, జనవరి 30 లోగా, అనగా గాంధీమహాత్ముని సాంవత్సరికం వచ్చేలోగా నిధికి ఉదారంగా విరాళములిచ్చి, ఈ కళంకాన్ని మాపుకోవాలని రాష్ట్రపతి ఆంధ్రులకాన్ని ప్రార్థించారు.

దక్షిణ భారత ఫిల్మ్ వాణిజ్య సంఘం

"వసుధైవ కుటుంబకమని మహాత్ములు భావించినా, జగత్పరిమత్తు, మానవసోదరులంటుఅని చెబుతవేగానము చేసినా, ప్రపంచములో శాంతిసుఖాలు, ప్రేమానురాగాలు, సర్వమానవ సౌభ్రాతృత్వము విలసిల్లవలె నటయే వారి తాత్పర్యము. మానవాతీతుడు, అవతార పురుషుడు అయిన మహాత్ముని చిత్రమును చిత్ర చిత్రములైన రంగులతో వర్ణించుటలో తృప్తి పొందక, ఆ పూర్ణపురుషుని బోధల నెంతవరకు అనుసరించి గట్టుతున్నామన్నది అంతర్వీక్షణ చేసుకొనవలెను" అని కాంగ్రెసు అధ్యక్షులు డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు నేటి ఉదయం దక్షిణ ఇండియా ఫిల్మ్ వాణిజ్య సంఘము లో మహాత్ముని చిత్రము నావిష్కరించుచూ చెప్పిరి. 'సకల కళావాణియే' అను ప్రార్థనతో సభ ప్రారంభమయ్యెను. కె. సుబ్రహ్మణ్యంగారు స్వాగతమిచ్చిరి. పట్టాభిగారు మహాత్ముడు దుష్టసంహారకుడు, శిష్టరక్షకుడు జన్మించిన అవతారపురుషుడనీ, ఆపని ముగించుటంలో అవతారమును చాలించెననీ చెప్పిరి. పి. వి. కృష్ణయ్యగారి వందనాలతో సభముగిసెను.

ముత్తయ్యచెట్టి పాఠశాలలో గాంధీజీ చిత్రపటావిష్కరణ

చెన్నపట్నం, జనవరి 18: సనివారం రాత్రి ముత్తయ్యచెట్టి పాఠశాలలో సాయంత్రం 8.30 గంటలకు రాష్ట్రపతి డా॥ పట్టాభి సీతారామయ్యగారు గాంధీజీ చిత్రపటము విష్కరించిరి. పాఠశాల పక్షాన శ్రీ కె. కృష్ణస్వామి వాయునుగారి అధ్యక్షతన సభ జరిగినది.

న్యా॥ చింతగుంటు రామారావు

మద్రాసు హైకోర్టు కొత్త న్యాయమూర్తి చింతగుంట రామారావుగారు నేడు 8 వ కోర్టులో కూర్చొని సెకండ్ అప్పీలును విచారించిరి. మధ్యాహ్నం రెండుగంటలకు అడ్వొకేట్స్ అసోసియేషను సందర్శించి, సన్మానోపన్యాసం స్వాగతమిచ్చిరి.

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 18:

వేరుసెనగ: (561 పౌ 1-8 ఎక్సు కోస్తాగిడ్డంగులు) మెస్సీస్ (నేట్సుటాట్సుతో సహా) బజారు (కొత్తది) రు. 147-8-0 వేరుసెనగనూనె. ఎక్సుపెల్లర్ (టాల్‌కోల్) (నేట్సుటాట్సుతోసహా) 319-0-0

ఉప్పుడు బియ్యానికి ఎక్సుపెల్లర్ పర్ ఇంగ్లీషుకాండి (80 పౌండులు గల బ్యాగు) రు. 335-0 0, 340-0-0

పెంకాయనూనె (39 పౌండు గల డబ్బా) రు. 33-0-9, 34-0-9

బంగారు వెండి పేటి మధ్యాహ్నం 1 గంటకు సరకు 1-3 ఎక్సెల్ట్ బ్రాండు కేట్సుటాట్సుతో సహా రు 75-0-0 పెట్టా బంగారు తులం 116-4-0 మార్పు బంగారు 114-12-0 వీసరెండి తులం 100-8 (రేడి) 102-0-0 వెండి తులం 1-13-6

పంచదార

"కాన్పూరు"(2ఇంచు) రు. 90, 93-0-9

భీష్మ ఏకాదశికి బహుమానాలు!

గ్యారంటీ కంపెనీ!

రూ. 26,000 గెలవండి!

గవర్నమెంటు రిజిస్టర్డు నెం. 1291. పోటీ నెం. E

దీనియొక్క సీలు అన్సరు మద్రాసు ప్రెమియరు బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారివద్ద సీలు చేసి వుంచబడినది. సీలు అన్సరుతో అంతా రైటుగా పంపినవారికి రు. 16,000 లు మొదటి బహుమతి. మొదటి రెండు వరుసలు రైటుగా పంపినవారికి రు. 6,000 లు రెండవ బహుమతి. మొదటి ఒకవరుస రైటుగా పంపినవారికి రు. 2,500 లు మూడవ బహుమతి. మొదటి రెండుసంఖ్యలు రైట్టుగా పంపినవారికి రు.1,000 నాలుగవ బహుమతిన్నీ హెచ్చుచతురములు పంపినవారికి రు.500లు, 5-వ బహుమతిన్ని యివ్వబడును.

66

పోష్టు చేయుటకు ఆఖరు దినము 29-1-49

ఫలితములు 8-2-49

ప్రవేశరుసుము 1 చతురముకు రు. 1-0-0. 6 చతురములకు రు. 5-0.0 లు.

ఈ చతురములో 9 మొదలు 21 వరకు గల సంఖ్యలు వాడి, అడ్డము, నిలువు, మూలగా గానీ వేసి కూడినచో 66 మొత్తం రావలెను. ప్రతి చతురములోను ఒక సంఖ్య ఒకసారి మాత్రమే వాడవలెను. ప్రవేశ రుసుము మనియార్డరు ద్వారా గాని, పోష్టల్ ఆర్డర్ ద్వారాగాని పంపి, తెల్లకాగితంపైని యెన్ని చతురములైనా వేసి 6 చతురములకు 5/-లు చొప్పున పంపవలెను. మనియార్డరు కట్టిన రశీదు చతురములతోపాటు పంపవలెను. ఫలితములకు రు. 0-1-6 కవరుపై మీ అడ్రసు వ్రాసి పంపవలెను. ప్రవేశరుసుములనుబట్టి పై బహుమతుల సొమ్ము మార్చబడును. ఈ పోటీ విషయములో మేనేజరుగారి తీర్పు ఖాయముగా నుండును. మద్రాసులో వున్నవారు మా ఆఫీసుకు 29-1-1949 తేదీ సాయంకాలం 5 గంటలవరకు వచ్చి చతురములు, సొమ్ము కట్టవచ్చును.

నెం.	C	సీలు	అన్సరు
17	16	12	13
11	14	18	15
22	19	7	10
8	9	21	20

మనియార్డర్లు చతురములు యీక్రింది అడ్రసుకు పంపవలెను.

THE NATIONAL TRADING CO., (Regd.) A. M.
Shop No. 4. 80, Sembudoss Street, MADRAS, 1.

నోటీసు

లాగడ చేసిన అన్ని నోటిఫికేషనులను రద్దుపరచి, జక్కలేలంపరు ప్రదర్శనశాలలో తయారుచేయబడిన మంచు గుండు సామాగ్రియొక్క పరిమాణము ప్రభుత్వము ఈక్రింద విధముగా తిరిగి నిర్ణయించినది:—

మంచు గుండు ఉపయోగించవలసిన ఆయుధముల పేరు.	జక్కలేలంపరు సంబంధ్వనములో తయారవబడిన అత్యధిక పెట్టుబడి.	సమాధానంగా కలిగియుండవలసిన అత్యల్ప పెట్టుబడి.
(1)	(2)	(3)
ఎం. ఎల్. తుపాకులు	8 పౌనాలు తూగాలి గుండు 750 పెట్టుబడి రూపాయలు	1 పౌను తూగాలి గుండు 150 పెట్టుబడి రూపాయలు
బి. ఎల్. తుపాకులు	375 గుండ్లు	150 గుండ్లు
పైస్టళ్లు	40 ,,	20 ,,
రివాల్వర్లు మరియు పిస్టళ్లు	40 ,,	20 ,,

పి. ఎల్. తుపాకి పైస్టళ్లవారు పైవారి అనుమతి గుండ్లు తీర్చివేయుటకు పరికరములు కలిగియున్న పక్షాలు,

(a) 1 పౌను తూగాలి గుండు, 250 పెట్టుబడి రూపాయలు కలిగియుండుట

(b) 5 జక్కలేలంపరు సంబంధ్వనములో తయారవబడిన 500 వరకు పెట్టుబడి రూపాయలు కలిగియుండుట

పై నిబంధనలకు లోబడి మాత్రమే తయారు చేసుకొనవలెను.

మద్రాసు, తేది 7.1.1949.

పి. కె. మెయ్యప్ప,
కమిషనర్ ఆఫ్ పోలీసు

ది ఇండియన్ బ్యాంకు లిమిటెడ్.

మదరాసు.

అనుమతింపబడిన మూలధనము	...	రు. 1,00,00,000
చందాచేసిన మూలధనము	...	రు. 72,00,000
పిలువబడి చెల్లించబడిన మూలధనము		రు. 53,00,000
రిజర్వుఫండ్	...	రు. 62,00,000

హెడ్ ఆఫీసులోను, మద్రాసు రాష్ట్రములోని బ్రాంచీలలోను మూడు వెలవలు అనుమతింపబడినవి. రు. 10,000/-పు అంతకుపై మొత్తములకు ఈ క్రింది వడ్డీశాతములకు లక్షణము సీజన్ డిపాజిట్లు తీసుకొనబడును.

3 మాసాలకు సంవత్సరానికు 2¼% చొప్పున
4,5 మాసాలకు సంవత్సరానికు 2½% చొప్పున
6 మాసాలకు సంవత్సరానికు 2¾% చొప్పున

అట్టి డిపాజిట్లు 1949 సంవత్సరం సెప్టెంబరు 30 తేదీ తర్వాత నిలువచేయబడును.

(భోగరాజు అనుమతిని)
యస్. గోపాలయ్యర్.
సెక్రటరీ.

నో టీసు

ఎస్. ఎస్. జలదుర్గ

విశాఖపట్టణం / రంగూను ప్యాసింజరు సర్వీసు

ఈ ప్యాసింజరు స్టీమరు ఆంధ్రదేశ ఆంధ్రప్రాంతములలో విశాఖపట్టణంనుండి రంగూనుకు బయలుదేరును.

దారిలో మొదటి, రెండవ తరగతులును, విస్తారమగు కార్గో స్థలమును గలదు. అవసరమైన సౌకర్యాలు కలిగియుండి ప్రయాణముచేయు దబ్బుకున్నవారు, బుకింగులకు లేదా ఇతర వివరములకు తెలుపవారిని సంప్రదించవలసినదిగా కోరబడుచున్నారు.

ప్యాసింజరు ఛార్జీలు.

	భోజనముతో	భోజనము లేకుండా
1 వ తరగతి	రు. 256/-	రు. 228/-
2 వ తరగతి	రు. 170/-	రు. 140/-
డెక్		రు. 44/-

ఎ. వి. భానోజిరావు, గరుడ పట్టాభిరామయ్య అండ్ కో.,
ఏజంట్లు : సింధియాస్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్.,
"పోర్టు వ్యూ", వెయిట్ గోడౌన్ వద్ద. విశాఖపట్టణము.

జోధ్‌పూర్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.

(జోధ్‌పూర్ సంస్థానములో ఇన్‌కార్పొరేటు చేయుబడినది. మెండర్లదారుల బాధ్యత పరిమితమైనది.)

హెడ్డాఫీసు : జాలోరి గేట్, జోధ్‌పూర్. చేర్మన్ : నారాయణ లాల్ బన్‌షీ లాల్.
దాఖలేసిన మూలధనం రు 1,00,00,000 | చెల్లించబడిన మూలధనం రు50,00,000
రిజర్వు ఫండు రు 5,00,000

సేవింగ్సు బ్యాంక్ అకౌంటు— సేవింగ్సు బ్యాంకు అకౌంట్లమీద 5 రూపాయల ధాత్రియుతో రు 20,000/-ల వరకు, రోజువారీ నిలవలమీద సాలుపు 1% వంతున గాని రు పదివేల నెలసరి నిలవలమీద సాలుకు 1½% వంతున గాని, డిపాజిటర్లు యిష్టప్రకారము వడ్డీ యివ్వబడును. సేవింగ్సు బ్యాంకు డిపాజిటర్లు. వారానికి రు 1,000/-లకు మించకుండా, రెండుసార్లు చెక్కుల ద్వారా సొమ్ము తీసుకొనవచ్చును. అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

టి. నాగేశ రావు,
ఏజంటు, మద్రాసు బ్రాంచి,
26, గోవిందప్ప నాయక్ స్ట్రీట్.

సి. హెచ్. దివాన్జీ,
మేనేజరు.

ఆమ్లప్రకోపం-కడుపునొప్పి బాధలు



ఉపయోగకరమైన, అమోఘమయిన మందు. జీర్ణాశయంలోనూ, పేగుల్లోనూ, బాధ, కడుపులో తిప్పడం, భోజనానికి ముందుగాని, భోజనానంతరం గాని నొప్పి, పేగుల్లో పులియడం, మొదలయిన దోషాలని నివారణ చేస్తుంది.

ఆమ్ల ప్రకోపం వల్ల కలిగే దోషాలు నివారించి, హాయినిచ్చే మందులలో ముఖ్యమయిన వాటిని చేర్చి శాస్త్రీయమైన పాళ్లలో పద్ధతులలో తయారు చేసినమందు.

కార్బో-కెమొలిన్

అలెంబిక్ వారిచే తయారు చేయబడినది.

AL. 500 Telugu

డి. డి. పులామ్.

[illegible] ముఖకళలు. ఈ పౌడరు [illegible] నిచ్చును. [illegible] తాజాదనపు దివ్యోదయము. [illegible] 1-[illegible] అణాలు, చిన్నది 4 అణాలు,

సోల్ ఏజంట్లు :
మహాత్మా & కంపెనీ,
[illegible], కలకత్తా. ఫోన్ : బి. బి. 4101.
డిస్ట్రిబ్యూటర్లు: రాజా మెడికల్ స్టోర్సు,
విజయనగరం [illegible]. వైజాగ్ జిల్లా.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, G.T. Madras

"గాంధీ మార్గాన్ని అనుసరించండి"

గుజరాతీలకు పటేల్ సలహా

[illegible], జనవరి 16: [illegible] పాయం త్రము [illegible] విద్యార్థులు సంయుక్త [illegible] ఉద్దేశించుచు భారత ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్, గుజరాతీయులు సర్వదా, తమరక్షణకు యితరులపై ఆధారపడియున్నారని చేయబడుచున్న విమర్శనలను గుర్తిస్తూ మాట్లాడుచూ, "పరికితనము పిరుదు; మహాత్ముడు నిర్వచించిన సంపూర్ణమైన అహింసా సిద్ధాంతములలో ఆత్మరక్షణ చేసుకొనుట సంతోషకు సహాయ్యము మీకు లేదేని, హింసావిధానములు నవలంబింపక తప్పని పరిస్థితులలో, అట్లు శరీరబలము నుపయోగించి యైనను ఆత్మరక్షణ చేసుకొనుడు, పిరికితనమును మాత్రము ప్రదర్శింపకుడు" అని హెచ్చరించిరి.

గుజరాతీల కొరతనుగూర్చి ప్రసంగించుచూ సర్దార్‌జీ ఇట్లు తెల్పిరి. "వస్త్రముల విషయమున స్వయం సంపూర్ణత్వమును సిద్ధించుకొనుట ఈ వేదాశ్రమముయొక్క పరమాశయమై యున్నది. ఎవరి వస్త్రములను వారు తయారు చేసుకొనుట, ఇంకొకరిపై యితరులపై ఆధార పడకుండుట ఇది మీ ప్రధానధర్మము. దానిని వేదమంత్రముగా మీరు మన్నన చేయవలయును. ఇతర జీవితావసరములయందు సహితము మీరి పరమ లక్ష్యమునే దృష్టియందుంచుకొనవలయును.

"స్వాతంత్ర్యమును సంపాదించుకొనుటతో భారతీయుల బాధ్యతలు ఇనుమడించి యున్నవి. స్వాతంత్ర్య సంగ్రామమునందు చారిత్రాత్మకమైన కీర్తి నార్జించుకొన్న బాగ్రోలీ, వేదాశ్రమములు, భారతజాతీయ పునరుద్ధరణయందు సహితము గౌరవప్రదముగా భాగ్యతను నిర్వహించి కీర్తి నార్జించుకొనవలసి యున్నది. సాంఘికమైన బలహీనతలేవన్నిటినీ మాపు మాపి, సంఘమునందలి వివిధ తరగతులకు నూతనమగు మిత్రుత్వములనూ త్రివిధ మైత్రి, సర్వసమానత్వమును స్థాపించుటకు పాటుపడవలెను. ప్రజల జాతీయ ప్రభుత్వమే అధికారములో నున్నది గనుక నేడీ కార్యమును యెంతయో సులభముగ సాధింపవచ్చును. స్వాతంత్ర్యము లభించుటతో ఈ కార్యక్రమమునకు లోగడగల అడ్డంకులన్నియూ తొలగి ఇప్పుడు రాజమార్గ మేర్పడినది. మహాత్ముడు ఏ ఆశయమునకు మనలను చేర్చుటకు తన జీవితసర్వస్వమునూ, చివరకు ప్రాణములనూ సహితము ఫణముగా పెట్టి పోరాడినాడో ఆ పరమాశయమును చేరుకొనుటకు నేడు, ప్రభుత్వమునకునూ ప్రజలకునూ నడమ సంపూర్ణమైన సహకారముండిన చాలును.

"భారతదేశము స్వాతంత్ర్యమును సంపాదించినది; కాని వెంటనే తన మహానాయకుని కోల్పోయినది. కాన జాతీయ పితా సంకల్పించిన మహాత్కార్యమును పరిసమాప్తి నొనరించవలసిన భార మిప్పుడు మన భుజములపై నున్నది. యీ ఆశ్రమమునందు చేతిపనులు విద్యాశాలలో పని చేయుచున్నవారు ముఖ్యముగా ఒకటి స్మరింపవలసియున్నది. మానసిక విజ్ఞానమెంత అవసరమో చేతిపనుల విజ్ఞానము కూడ అంత అవసరమగునైయున్నది. జీవితమునకు సంబంధించిన పవిత్ర ధర్మములన్నింటినీ, జీవితమునకు ఉపయోగపడు సమస్త విజ్ఞానమును యువకులకు బోధించవలయును. గురువృద్ధులయెడ భక్తి విశ్వాసములు; ఇతరుల మనోభావములను మన్నించుట శక్తిని పరిశుద్ధత నేర్పవలెను. స్వయం సంపూర్ణతతో బ్రతుకనేర్చుట పరమ పవిత్రమైన వేదమంత్రమని గ్రహింపవలెను.

"ఈ ఆశ్రమమునందిచ్చే మహాత్ముడు విదేశీయులపై దండయాత్రను ప్రకటించియున్నాడు. ఆయన సంకల్పించిన తక్కిన కార్యక్రమమును కూడ పూర్తిచేసి యీ ఆశ్రమ గౌరవమును మీరు నిలబెట్టుకొనవలయును."

పండిట్ నెహ్రూకు జోహార్లు

కలకత్తా, జనవరి 14: "గాంధీజీని మనము అనుసరించ లేక పోయితిమి. కాని మనల నాయన అడుగు తప్పక అనుసరించెను. ఆయన గొప్పతనము ఆయన మంచితనములో గాని, ఆయన భౌతిక శక్తిలో గాని లేదు. మానవుని మనస్సు, ఆత్మ ఎంత శక్తి వంతము లైనవో ఆయన ప్రదర్శించి చూపెను. అంతేకాదు, యుగయుగాల భారత దేశానికి ఆయన ప్రతినిధి. ఇది జ్ఞాపకముంచుకుని ఆయన చూపిన త్రోవను మనము అనుసరింపవలెను." అని ప్రధాని నెహ్రూ నేడు కలకత్తా కార్పొరేషన్‌లో మహాత్మాగాంధీ నిలువెత్తు తైలవర్ణ చిత్రమును ఆవిష్కరించుచు ఉద్బోధించెను. కలకత్తా కళాసమితి వారి చిత్రమును కార్పొరేషనకు బహూకరించిరి.

అనధికార సహకార ఉద్యోగులఅవుసరాలు

రాష్ట్రీయ సమావేశంలో ప్రముఖుల ప్రసంగములు

కర్నూలు, జనవరి 10: "ఏపనివారైనను తమపనిపై ఆధారపడియుండుట మానవుని కనీసధర్మం. ప్రతివారు జీవించవలెనన్న యీ హక్కుకు ఎక్కడనో అడ్డు తగులరాదు. యీ హక్కును సహకార సంస్థలలో పనిచేయువారిపై సహకారులవని చెప్పుకొనువారు ఉపయోగించుట చాల విచారకరము. యిట్లు చేయువారు మానవునిప్రాథమిక హక్కులనేగాక నాకర్లకనిన హక్కులనుకూడ తృణీకరించిన వారని నొక్కి చెప్పగలను". అని నిన్న నిప్పట జరిగిన చెన్నరాష్ట్ర అనధికార సహకార ఉద్యోగుల 6 వ సమావేశమునకు అధ్యక్షులవహించిన కే. కృష్ణరావుగారు తమఅధ్యక్షోపన్యాసములో సెలవిచ్చిరి.

సమావేశము నిన్న సాయంత్రం కర్నూలుజిల్లాలో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణములో ప్రత్యేకముగా వేయబడిన పందిరిలో జరిగెను. రాష్ట్రమన్నిప్రాంతములనుండి ప్రతినిధులు వచ్చిరి. నెల్లూరుమండి తూర్పు పశ్చిమ గోదావరిజిల్లాలనుండి వచ్చిరి.

ఆంధ్రరాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షుడును, కర్నూలుజిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు వైస్ చైర్మన్ అగు శ్రీ పల్లె కేశవరావుగారు సహకార జెండాను యెగరవేయుచు సహకారసంస్థలను మంచి పద్ధతులలో జరుపవలెనని హెచ్చరించుచు, అనధికార ఉద్యోగులు కూడ తమ కోరికలను యెక్కువపజేసి సంస్థలు వ్యాపారదృష్టిలో నడుపవలసియున్నదను మాట మరువరాదనియు, డిపార్టుమెంటులో పనిచేయువారికిని, అనధికార ఉద్యోగులకును చాల తేడా వున్నమాట వాస్తవమేనని, వారుమాత్రం తమ పనులను తమ జాగ్రత్తగా నిర్వహించవలసినదని కోరిరి.

కర్నూలుజిల్లా అనధికార సహకార ఉద్యోగుల సంఘ అధ్యక్షుడును, ప్రస్తుత సమావేశమునకు ఆహ్వానసంఘాధ్యక్షుడును అగు జి. కె. శ్రీనివాసరావుగారు ప్రతినిధులను ఆహ్వానించుచు రాయలసీమలో ఒకభాగమైన కర్నూలుజిల్లా సహకార ఉద్యమములో యెక్కువ కృషి చేయవలసియున్నదనియు, రైతుల ఆర్థికాభివృద్ధి జరుగునరకు సహకారసంస్థలు అభివృద్ధియగుటకు వీలులేకయున్నదనితెలిపిరి. స్వాతంత్ర్యమువచ్చినపిదప సహకార సంఘములద్వారా వ్యవసాయము, గ్రామప్రాంతములలో బ్యాంకులు, కుటీర పరిశ్రమలు యెక్కువ అభివృద్ధి చెందకలవని పెట్టుకొన్నఆశ అడియాసఐనదని తెలుపుచు ప్రభుత్వ సంకుచితదృష్టికి చింతించిరి. పాశ్చాత్యదేశాలలో సహకారసంస్థలు అభివృద్ధిచెందుటకు కారణములు వివరించుచు ఇంగ్లాండులో నాకర్లకు, యజమానులకు విభేదాలు కలుగకుండుటకే యిరువురుకలసి నిస్వార్థులైన ఆర్థికవేత్తలుగాని న్యాయవాదినిగాని అధ్యక్షునిగా నుంచుకొని నాకర్లకు యివ్వవలసిన జీతములు వగైరాలను యెలాటి ఫిర్యాదులేక యిచ్చుచున్నారని, యీ పద్ధతి మనదేశములోకూడ ప్రవేశపెట్టిన బాగుండదనిరి. మనరాష్ట్ర ప్రభుత్వమువారు నాకర్లు, యజమానులు కలసంఘమును యేర్పాటుచేయక, నాకర్ల ఫిర్యాదులు కోర్టులద్వారా పరిష్కరించవలెనని తలంచుట విచారకరమనియు, ప్రభుత్వమే అనేకసార్లు కోర్టులకుబదులు ప్రత్యేకకోర్టులను యేర్పాటుచేసినపుడు నాకర్ల విషయములలో మాత్రం న్యాయస్థానములను చూపెట్టడం ఆశ్చర్యకరమనిరి. నాకర్లు తమ పనులను సక్రమముగా నెరవేర్చవలెనని, ప్రజల విశ్వాసమును పొందుటకు పూనుకొనవలెననిరి.

ప్రారంభోపన్యాసం

సమావేశమును ప్రారంభించిన కే. జి. శివస్వామిగారు సహకారసంస్థలలో నుండుటకు హక్కులేనివారు రాష్ట్రీయసహకార సంస్థలలో ప్రధానపాత్రవహించుచు నాకర్లకు చెందవలసినహక్కులకు అడ్డుతగులుచున్నారనియు, అనధికార ఉద్యోగులందరిని ప్రభుత్వ నౌకర్లగాచేసి, యిప్పటి మాదిరి ప్రభుత్వము నామమాత్ర పాత్రత వహించక సహకారసంస్థలను నిర్వహించుటకు పూనుకొనిన ఉద్యమము బాగుపడుటయేగాక నాకర్ల జీవితము బాగుపడగలదనిరి. డైరెక్టర్లదయపై ఆధారపడియుండుటవల్ల నాకర్లు తమ కర్తవ్యమును బాగుగానిర్వహించలేక యున్నారని, బొంబాయి రాష్ట్రములోచేసినట్లు వ్యవసాయ సంస్కరణచేసినగాని రైతులు బాగుపడలేరని ప్రభుత్వమే అట్లుచేయనిపక్షమున నైజాము యిలాకాలో చేసినట్లు రైతులే దీనికి పూనుకోగలరనిరి.

కర్నూలుజిల్లా అనధికార సహకార ఉద్యోగులసంఘ కార్యదర్శి యస్. కృష్ణయ్యగారు సమావేశము జయప్రదముగా జరుగవలెనని కోరుచు వ్రాసిన సందేశములు చదివిరి.

అధ్యక్షోపన్యాసం

పిమ్మట అధ్యక్షులు లిట్లు ఉపన్యసించుచు సహకార సంస్థలలో అనధికార ఉద్యోగులు పునాదులంటి వారనిరి. ఉద్యోగులకు పనిచ్చినస్వామి వీరిని వినియోగించుకొని, అది తీరిన తరువాత వీరిని వదలివేసి డిపార్టుమెంటువారే చూడబడి అనధికార ఉద్యోగులకు తీరని అపచారము చేయుచున్నారని, యీ పరిత్యాగులు చేసేటి సహకార సంఘములలోను, స్టోర్సులలోను కనిపించుచున్నవనిరి. అనధికార ఉద్యోగుల బాగోగులను చర్చించిన పిదప పనిలోనున్నవారిని విస్కారణముగా తీసివేయుట జరుగుచున్నదని, సహకారసంస్థలకు వ్యతిరేకముగా నడుచుకొను వారిచేతిలో ఉద్యమము ఉన్నందువల్ల యిటువంటిని జరుగుచున్నవి. కాబట్టి "సహకారము" అనుపదము బ్లాకుమార్కెట్టుదారులు తదితరులు వాడుకుండునట్లు చేసిన బాగుండుననిరి. సహకారపద్ధతులు సెలవీలుమీద జీవించువారికి చిన్నతేడా గలవారికి యెట్లు ఉపయోగపడగలవో వివరించుచు సెలవీలుమీద జీవించువారి జీతములు నెలకు మూడోవంతు సెలవులకే సరిపోవుట కష్టమగుచున్నదని, నాకర్లు జీతములు చాలక అప్పులు చేయవలసి వచ్చి, యే పద్ధతులను నశింపచేయవలెనని సహకార ఉద్యమములో చేరిరో వాటికి ఆహుతియగుచుండుట విచారకరమనిరి. అనేక సహకారసంఘములు నాకర్లకు తక్కువ వేతనములు యివ్వక, యెక్కువకాలము పనులుచేయించుకొని సహకారపద్ధతులకు యిది వ్యతిరేకమని గ్రహించుకుండుటవల్ల ఉద్యమమునకు చెడ్డపేరు తెచ్చినదని, యిందువల్ల అనధికార నౌకర్లు తమ విభక్త ధర్మమును సరవేర్చలేకున్నారనిరి. రాయలసీమ సహకార విచారణ సంఘ నివేదిక, "సహకార వ్యతిరేక ప్రచార నివేదిక" అని చెప్పుచు ఇటువంటి బిరుదు మీదట యెప్పుడు రాకూడదనిరి. అనధికార ఉద్యోగులు తమజిల్లా సంస్థలను బలపరచుచు సక్రమమైన ఆందోళన జరుపుచుండినవారి కోరికలు నెరవేరగలవని చెప్పిరి.

తీర్మానములు

మహాత్మాగాంధి, పొలాకోటి సుబ్బారాయుడు గారి కుటుంబములకు సంతాపతీర్మానములు చేయబడినవి.

ఉద్యోగుల జీతాలు వాటిని యెక్కువ చేయ లవిన అవసరత, పనిచేయు కాలము సెలవుదినములు సౌకర్యములు వీటిని సరిచేయుటకు కావలసిన మార్గములు సూచించుచు తీర్మానములు గావించిరి. డిపార్టుమెంటు ఉద్యోగులకు సహకారసంఘములయందు బలంతగా నిర్బంధం సహకార ఉద్యమమునకే కీడని భావించుచు తీర్మానించిరి. అఖిలభారత రాష్ట్ర సహకార బ్యాంకుల సంఘమువారి తీర్మానములను రాష్ట్రబ్యాంకులు ఉద్యోగుల విషయమై చేసిన తీర్మానములను అమలు పరచవలెనని కోరుచు యింకొక తీర్మానము చేసిరి. సహకారసంఘములలో పనిచేయు అనధికార ఉద్యోగులకు యెక్కువధనమును దీర్ఘకాలములపై అప్పులు యివ్వవలసినదని కోరుచు తీర్మానించిరి. స్థానిక సంస్థలకు, శాసనసభలకు, సహకార యోన్నికలకు నిలబడుటకుగాను అనుమతి నిచ్చునట్లు ఆయివ్వడమన్న రూల్సును సడలింపవలసినదని యింకొక తీర్మానముచేసిరి.

రాబోవు సంవత్సరమునకు రాష్ట్రసంఘమునకు కే. కృష్ణరావుగారిని అధ్యక్షుడుగను, కే. యస్. సారంగపాణిగారిని ప్రధానకార్యదర్శిగను యెన్నుకొనిరి.

మదనకామేశ్వర లేహ్యం

ఇది మేహములు, నిక్కెక, నిష్పత్తువ, శుక్ల నష్టము, అతిమూత్రము, మొదలగువాటిని ఖండించి, మంచి బలమును వీర్యపుటుత్పత్తిని కలిగించుటలో అద్భుతమైనది 2 డబ్బీలు బాలును. 20 తులముల డబ్బీ రు 2/- పోస్టేజి ప్రత్యేకము.

పి. సి. ఏ. అండ్ కంపెనీ.
ఆయుర్వేదసమాజం, పెరిదేపి. (నెల్లూరుజిల్లా)
బ్రాంచి : 7, పీనుమెదలియీరి. మద్రాసు.

ప్యామిలెట్

రుచ్యమైనది
గొంతుజబ్బుకు
నేవదారు సంబంధమైనది
ఊపిరితిత్తులను, గొంతుకను
అంటురోగములనుండి రక్షించును

BENGAL CHEMICAL
కలకత్తా : బొంబాయి

మదరాసు ఏజంట్లు :
ఎ. దేశాయ్‌గాండర్ & కంపెనీ,
41, బందరు వీధి, మదరాసు

కుష్ఠు ★ బొల్లి

మా నూతన కేటలాగు ఉచితము!

రెడ్డి & కో., (రిజిస్టర్డు)
గోపాలపురం (తూ గో జిల్లా)
వయా, తణుకు.

పూలహారములు

రత్నహారమునకు బదులు మీమెడను తాజాయైన పుష్పహారముతో అలంకరించుడు దీనికి తోడు మీకొప్పును పున్నములతో అలంకరించుడు మనోహరమైన సౌందర్యమును చేకూర్చును టాంకో కొబ్బెర నూనె మరియు షాంపూను క్రమతప్పకుండ పట్టించిన మీకేశరాశికికూడా ఆ సౌందర్యమును చేకూర్చగలరు

టాంకో కొబ్బెరనూనె
మరియు షాంపూ

తాతా ఆయిల్ మిల్సు కంపెని లిమిటెడ్



విల్సు సిజర్సు

ఎంతో హాయిగొలిపే సిగరెట్లు

10 సిగరెట్ల ప్యాకెట్ 1-3 ¼ అణాలు.
అమలులో సుఖపోట స్థానాకరు పన్ను అదనము.

W. D. & H. O. WILLS, BRISTOL & LONDON.

5/182